www.prajadeevena.com


ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 173 | గురువారం | 23 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ‘5

మేకప్ లేకుండా గానీ, జుట్టు సరి చేసుకోకుండా గానీ మీరు బయ టకు వెళ్లలేనప్పుడు, మనసులో శాంతి, స్పష్టత మరియు స్వచ్ఛత లేకుండా మీరు బయటకు ఎలా వెళ్లగలరు? మీ ముఖాన్ని, జుట్టు ను ఎలా జాగ్రత్తగా చూసుకుంటా రో, అలాగే మీ మనసును కూడా జాగ్రత్తగా చూసుకోండి. ఇది అ త్యంత ముఖ్యం! ధ్యానంతో కూ డిన మీ 'సాధన' (అభ్యాసాలు) మీ మనసును, మీ చైతన్యాన్ని విస్తృ తం చేసే మార్గం. మీ సాధనను, ధ్యానాన్ని ఎప్పుడూ విస్మరించకం డి, వాటికి అత్యంత ప్రాధాన్యతని వ్వండి. మీరు ఏమి చేయాలను కుంటున్నారో స్పష్టంగా చూసుకోం డి, ముందుకు సాగండి మరియు గ తాన్ని వదిలేయండి.గతం గురించి ఎప్పుడూ విశ్లేషణలు చేస్తూ కూ ర్చోకండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ





# డిపోల్లోనే బస్సుల బంధీ

**తొలిరోజు ఉధృతంగా సాగిన ఆర్టీసీ సమ్మె**

**విధులు బహిష్కరించిన కార్మికులు**

**ఎక్కడికక్కడ బస్సులను అడ్డగిస్తూ నిరసనలు**

**పోలీసు బందోబస్తు మధ్య 5 శాతం బస్సులే రోడ్లపైకి..**

**ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు**

**ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారుల దోపిడీ**

**పలుచోట్ల బస్సుల్లో కండక్టర్లు లేక.. అందరికీ ఉచిత ప్రయాణం!**

**కొన్ని అద్దె బస్సుల్లో మహిళలకూ చార్జీలు**

**నేడు మహా ధర్నాకు ఆర్టీసీ జేఏసీ పిలుపు**

**సమ్మె వెనక బీఆర్ఎస్, హరీశ్ కుట్ర: పొన్నం**

**సమ్మెలో పాల్గొనేవారిపై చర్యలు: ఆర్టీసీ ఎండీ**

**సమ్మెకు దూరం.. సూపర్‌వైజర్ అసోసియేషన్**

02



ఆర్టీసీ సమ్మె తొలిరోజు ఉధృతంగా సాగింది. చాలా వరకు బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. కార్మికులు తెల్లవారుజామునే డిపోల వద్దకు చేరుకుని బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఐదుశాతం బస్సులు మాత్రమే రోడ్లపైకి వచ్చాయి. సమ్మె సంగతి తెలియక బస్టాండ్లకు వచ్చిన వేలాది మంది ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. పోలీసు బందోబస్తు మధ్య పలు బస్సులు నడిపినా అవి ఏమాత్రం చాలలేదు.

కేవలం జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాల మధ్య మాత్రమే బస్సులు తిరిగాయి. ఎండల తీవ్రత, గ్రామాలకు బస్సులు లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కండక్టర్లు కూడా సమ్మెలో ఉండటంతో హైదరాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అన్ని బస్సుల్లో ప్రయాణికులను ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చారు.

## ఎవరిపై ఎలాంటి

# చర్యలొద్దు

## కాళేశ్వరం నివేదికపై హైకోర్టు సంచలన తీర్పు

## కేసీఆర్, హరీష్, అధికారులకు భారీ ఊరట

**ఎస్కే జోషి, స్మితాసభర్వాల్‌ల మీద కూడా..**

**కాళేశ్వరం కేసులో హైకోర్టు తీర్పు**

**జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా వీరిపై తదుపరి చర్యలొద్దంటూ సర్కార్‌కు ఆదేశాలు**

**విచారణ సందర్భంగా వాదనలు వినిపించే సంపూర్ణ అవకాశం పిటిషనర్లకు కల్పించాలి**

**వారికి అవసరమైన దస్త్రాలు, పత్రాలు ఇవ్వాలి**

**కేసీఆర్, హరీశ్‌లకు పత్రాలను అందించినా కూడా తగు వ్యవధి ఇవ్వలేదు**

**కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమేనని స్పష్టీకరణ**





**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అవకతవకలు, నిర్మాణపరంగా తలెత్తిన లోపాలు, అందుకు బాధ్యులను నిగ్గు తేల్చటానికి ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా.. కేసీఆర్, హరీశ్‌రావు తదితరులపై తదుపరి చర్యలకు ఉపక్రమించరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కమిషన్ విచారణ సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని, తమ వాదనలు వినలేదని, కాబట్టి కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా కట్టడి చేయాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, సీఎంవో మాజీ కార్యదర్శి స్మితా సభర్వాల్ హైకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 6ను రద్దు చేయాలని కోరారు. వీటిపై బుధవారం మిగతా 3 లో

## సీబీఐ ముందు తేల్చుకుందాం

**ఘోష్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్థించింది..**

**కమిషన్ నిగ్గు తేల్చిన అంశాలపైనా అభ్యంతరాల్లేవు**

**సీబీఐ విచారణకు తీర్పు అడ్డంకి కాదు: మంత్రి ఉత్తమ్**

**సీబీఐ విచారణకు ముందుకు రండి: మంత్రి పొంగులేటి**

## రేవంత్‌వి చిల్లర రాజకీయాలు

**హైకోర్టు తీర్పు రేవంత్ సర్కారుకు చెంప పెట్టు! : హరీశ్‌రావు**

**హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలకు ముగింపు: కేటీఆర్**

03



## కాంగ్రెస్ అసమర్థతకు కాళేశ్వరం నిదర్శనం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**రేవంత్ రెడ్డి, కేసీఆర్ మధ్య లాలూచీ రాజకీయాలు : బండి సంజయ్**

**సీఎం, మాజీ సీఎం మధ్య డూప్ ఫైట్ : రఘునందన్‌రావు**

03



## 'ఆర్‌టిసి' హామీలపై ఇప్పుడు కమిటీలా!

**'విలీనం' హామీని మర్చిపోయిన సీఎం**

**సమ్మెకు మా సంపూర్ణ మద్దతు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

## ఏఐసీసీ చీఫ్ ఖర్గేకు నోటీసులు

**కఠిన పదాలతో ఖర్గేకు ఈసీ నోటీసు**

**ఇది రాజ్యాంగంపై దాడి: కాంగ్రెస్**

**ఖర్గే ప్రచారంపై నిషేధం విధించండి: ఈసీకి బీజేపీ వినతి**



04

## బీహార్ ఎంపీ పప్పు యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు

**నేతల పడక గదుల్లోకి వెళ్లకుండా మహిళలు రాజకీయాల్లోకి రాలేరు**



04



## ఆటంకాలను తక్షణమే

# అడ్డు తొలగించండి

**కంపెనీలతో ఎంవోయూలు వేగంగా అమల్లోకి రావాలి**

**పెట్టుబడులపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

02

వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) వేగంగా అమల్లోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే భూముల కేటాయింపుతో పాటు ఇతర అనుమతులు పొందిన కంపెనీలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూల పురోగతిపై ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు.

## యుద్ధప్రాతిపదికన

# అప్రోచ్ రోడ్ల పనులు



## అధికారులు పనులు వేగవంతం చేయాలి..

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు**

**అప్రోచ్ రోడ్లతో 300 గ్రామాల సమస్యలకు పరిష్కారం..**

**రోడ్ల నిర్మాణంతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు: కోమటిరెడ్డి**

02

రాష్ట్రంలో రూ. 98 వేల కోట్లతో రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, వీటిని వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 2028 చివరి నాటికి రోడ్ల నిర్మాణంలో దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు.

# డిపోల్లోనే బస్సుల బంధీ



**తొలిరోజు ఉధృతంగా సాగిన ఆర్టీసీ సమ్మె**
**విధులు బహిష్కరించిన కార్మికులు**
**ఎక్కడికక్కడ బస్సులను అడ్డగిస్తూ నిరసనలు**
**పోలీసు బందోబస్తు మధ్య 5 శాతం బస్సులే రోడ్లపైకి..**
**ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు**
**ఇదే అదనుగా ప్రైవేటు వాహనదారుల దోపిడీ**
**పలుచోట్ల బస్సుల్లో కండక్టర్లు లేక..**
**అందరికీ ఉచిత ప్రయాణం!**
**కొన్ని అద్దె బస్సుల్లో మహిళలకూ చార్జీలు**
**నేడు మహా ధర్నాకు ఆర్టీసీ జేఏసీ పిలుపు**
**32 డిమాండ్లలో 29 పరిష్కారానికి సిద్ధం**
**సమ్మె వెనక బీఆర్ఎస్, హరీశ్ కుట్ర: పొన్నం**
**సమ్మెలో పాల్గొనేవారిపై చర్యలు: ఆర్టీసీ ఎండీ**
**సమ్మెకు దూరం.. సూపర్‌వైజర్ అసోసియేషన్**
**మే 5న ఆటో, ప్రైవేట్ రవాణా డ్రైవర్ల మహాధర్నా**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఆర్టీసీ సమ్మె తొలిరోజు ఉధృతంగా సాగింది. చాలా వరకు బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. కార్మికులు తెల్లవారుజామునే డిపోల వద్దకు చేరుకుని బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఐదుశాతం బస్సులు మాత్రమే రోడ్లపైకి వచ్చాయి. సమ్మె సంగతి తెలియక బస్టాండ్లకు వచ్చిన వేలాది మంది ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. పోలీసు బందోబస్తు మధ్య పలు బస్సులు నడిపినా అవి ఏమాత్రం చాలలేదు. కేవలం జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాల మధ్య మాత్రమే బస్సులు తిరిగాయి. ఎండల తీవ్రత, గ్రామాలకు బస్సులు లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కండక్టర్లు కూడా సమ్మెలో ఉండటంతో హైదరాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అన్ని బస్సుల్లో ప్రయాణికులను ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చారు. మరోవైపు మంచిర్యాలతోపాటు పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు ఆధార్‌కార్డు చూపించిన మహిళల నుంచి బలవంతంగా చార్జీలు వసూలు చేశారు. ఇవ్వబోమన్న మహిళలను బస్సుల నుంచి కిందికి దింపేశారు. ప్రయాణ మార్గంలో వివిధ స్టేజీల వద్ద మహిళా ప్రయాణికులు ఉన్న చోట బస్సులు ఆపకుండానే వెళ్లిపోయారు. మరోవైపు ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న చాలా మంది ప్రైవేటు వాహనదారులు ఏకంగా రెండింతల వరకు చార్జీలు వసూలు చేశారు. నేరుగా బస్టాండ్లలోకి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకున్నారు. హైదరాబాద్‌తోపాటు జిల్లా కేంద్రాల్లో ఆటోవాలాలు గతంలో పది, ఇరవై రూపాయలు తీసుకునే దూరానికి కూడా.. రూ.30 నుంచి రూ.50 వరకు తీసుకున్నారు. కరీంనగర్ నుంచి వరంగల్‌కు వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు కరీంనగర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి.

### నేడు మహాధర్నాకు జేఏసీ పిలుపు

తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని, సకల జనుల సమ్మె తరహాలో పోరుబాట పడతామని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. సమ్మె రెండో రోజు గురువారం మహాధర్నాకు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాప్ ల్లో ఆందోళనలు చేపట్టాలని కార్మికులకు సూచించింది. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తమ డిమాండ్లను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని జేఏసీ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఇప్పుడు సమస్యలను పరిష్కరించలేమని చేతులెత్తేయడంతోనే సమ్మె చేపట్టామని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2021 వేతన సవరణ 30% తగ్గకుండా అమలు, కార్మిక సంఘాలను అనుమతించి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణతోపాటు ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

### ప్రత్యామ్నాయ చర్యలపై సర్కారు దృష్టి

సమ్మె కొనసాగితే.. సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాయి. ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీ కోసం గతంలో పోలీస్ నియామక బోర్డు ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. అప్పుడు దరఖాస్తు చేసుకుని ఎంపిక కానివారిని పిలిచి.. తాత్కాలిక డ్రైవర్లుగా నియమించి బస్సులు నడపాలనే ప్రతిపాదన వచ్చినట్టు తెలిసింది. ఇలా 2 వేల మంది వరకు తాత్కాలిక డ్రైవర్లను తీసుకుని, పోలీసు బందోబస్తుతో బస్సులు నడపాలని భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఇక జిల్లాల్లో డిపోల వారీగా కూడా తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్లను నియమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రోజుకు డ్రైవర్‌కు రూ.1,000, కండక్టర్‌కు రూ.8,00 ఇస్తామని డిపో మేనేజర్లు ప్రకటనలు చేశారు.

### టైర్లలో గాలి తీసి.. డిపోల ముందు బైఠాయించి..

రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్‌డిపోల ముందు ఆర్టీసీ కార్మికులు బుధవారం తెల్లవారుజాము నుంచే ఆందోళనలు చేపట్టారు. డిపోల ఎదుట బైఠాయించి, బతుకమ్మ ఆడుతూ నిరసనలు తెలిపారు. బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. పలుచోట్ల బస్సులను బయటికి తీసేందుకు అద్దెబస్సుల డ్రైవర్లు ప్రయత్నించగా టైర్లలో గాలి తీసేశారు. ఈ క్రమంలో కార్మికులకు, పోలీసులకు మధ్య తోపులాటలు జరిగాయి. వికారాబాద్ జిల్లా పరిగి ఆర్టీసీ డిపో వద్ద ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీనితో పోలీసులు లాఠీచార్జి చేశారు. కార్మికులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్మికులు అక్కడ కూడా నిరసన తెలిపారు. ఇక సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఆర్టీసీ కార్మికులు డీఎస్పీ కాళ్లు పట్టుకుని.. సమ్మెకు సహకరించాలని కోరారు. కొన్నిచోట్ల తాత్కాలికంగా ప్రైవేటు కండక్టర్లను నియమించి సర్వీసులు నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు వేములవాడ, యాదగిరిగుట్టకు వచ్చి భక్తులు బస్సులు లేకపోవడంతో తిరుగుప్రయాణం కోసం తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. మంచిర్యాలలో కండక్టర్ లేకుండా బస్సు నడపలేనన్న ఒక అద్దెబస్సు డ్రైవర్‌పై పోలీసులు చేయిచేసుకున్నారంటూ కార్మికులు ఆందోళన చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల ఆందోళనల్లో స్థానిక బీఆర్ఎస్ నేతలు పాల్గొని మద్దతు పలికారు.

### సమ్మెకు దూరం: సూపర్‌వైజర్స్ అసోసియేషన్

తాము సమ్మెకు మద్దతివ్వడం లేదని ఆర్టీసీ సూపర్‌వైజర్ అసోసియేషన్ ప్రకటించింది. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని.. అందుకే సమ్మెలో పాల్గొనవద్దని నిర్ణయించామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.వాసుదేవరావు తెలిపారు.

### మెట్రో సర్వీసుల పెంపు.. ఎంఎంటీఎస్‌లు ఫుల్!

ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా మెట్రోరైల్ సర్వీసులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో మెట్రో సర్వీసుల మధ్య విరామాన్ని తగ్గించి 56 రైళ్లను నడుపుతుంటారు. మిగతా సమయాల్లో 44 రైళ్లు తిప్పుతారు. సమ్మె నేపథ్యంలో రోజంతా 56 రైళ్లు నడపాలని అధికారులు నిర్ణయించారు. రాత్రి 11 గంటల తర్వాత కూడా కొన్ని సర్వీసులను నిర్వహించాలన్న ప్రతిపాదనలనూ పరిశీలిస్తున్నట్టు తెలిపారు. బుధవారం మెట్రోలో ప్రయాణికుల సంఖ్య సాధారణంతో పోలిస్తే 40వేల దాకా పెరిగిందని వెల్లడించారు. మరోవైపు బస్సులు లేకపోవడంతో ఎంఎంటీఎస్ రైళ్లు కూడా కిటకిటలాడాయి. ఈ రైళ్ల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### రక్షిస్తామని భక్షిస్తారా?: హరీశ్

ఆర్టీసీని రక్షిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భక్షించే పనిలో పడిందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ముఖ్యమంత్రికి సఖ్యత లేదనే మాట వినిపిస్తోందన్నారు. ఆర్టీసీ లాభాల్లో నడుస్తోందని చెబుతున్న ప్రభుత్వం.. ఆర్టీసీ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు ఎందుకు తీసుకొచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకువచ్చి ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లపై ఒత్తిడి పెంచిందన్నారు. కార్మికులను పిలిచి సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు.

### కాంగ్రెస్ పంతాలకు సామాన్యులు బలి: కవిత

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంతాలు, పట్టింపులకు సామాన్యులు బలయ్యే ప్రమాదం ఏర్పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సమ్మె ప్రభావం లేదని చెప్పడానికి శిక్షణలేని డ్రైవర్లతో ఆర్టీసీ బస్సులు నడిపి, కరీంనగర్‌లో ప్రమాదానికి కారణమయ్యారని మండిపడ్డారు.

### బెదిరించడం సరికాదు: కూనంనేని

సమ్మెలో పాల్గొనే కార్మికులపై చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ యాజమాన్యం బెదిరించడం సరికాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కార్మికులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. కార్మికుల డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### మే 5న ఆటో, ప్రైవేట్ రవాణా డ్రైవర్ల మహాధర్నా

ప్రైవేటు రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సొంత ఇల్లు లేని డ్రైవర్లకు డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరు తదితర డిమాండ్లతో ఆటో, ప్రైవేట్ రవాణా డ్రైవర్లు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ ఆధ్వర్యంలో మే 5న మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాలో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఉచిత బస్సుపై పునః పరిశీలన, డ్రైవర్లకు ఏటా రూ.12 వేలు ఇస్తామన్న హామీ అమలు, రాష్ట్రవ్యాప్తంగా ఆటో పర్మిట్ల మంజూరుతోపాటు పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా చేపడుతున్నట్లు భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి తెలిపారు.

# ఆటంకాలను తక్షణమే అడ్డు తొలగించండి

## ఆటంకాలుంటే తక్షణమే తొలగించండి

## పెట్టుబడులపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) వేగంగా అమల్లోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే భూముల కేటాయింపుతో పాటు ఇతర అనుమతులు పొందిన కంపెనీలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని తెలిపారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూల పురోగతిపై ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీతోపాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు కేటాయించిన భూములు, అక్కడి మార్కెట్ ధరలు... కంపెనీలు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్న మొత్తాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ విధానం ప్రకారం.. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల్లో సంస్థలకు భూములు కేటాయించాలని సీఎం సూచించారు. పెట్టుబడుల కోసం అనుమతులు వేగంగా ఇవ్వాలని, కంపెనీలు పనులు త్వరగా ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. డాటా సెంటర్లకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నందున.. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

### మూడు కేటగిరీలుగా కంపెనీలు

పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సీఎం సూచించారు. మల్టీనేషనల్, మార్కెట్‌లోపేరు ప్రతిష్టలున్న కంపెనీలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి.. ఆయా సంస్థలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. వేగంగా ఎదుగుతున్న కంపెనీలు, భవిష్యత్‌లో మంచి ప్రతిభ కన బరుస్తాయనుకునే వాటికి రెండో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మిగతా కంపెనీలను మూడో ప్రాధాన్యంగా ఎంచుకొని వాటి పెట్టుబడులు పట్టాలెక్కేలా ప్రేరణ కల్పించాలని కోరారు. పెట్టుబడుల సాధనకు రాష్ట్రాల మధ్య ఉన్న పోటీతత్వాన్ని అధికారులు గుర్తించాని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో కార్యాలయం పనులు త్వరగా పూర్తిచేసి అక్కడే ఎంవోయూల అమలు, పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన కంపెనీల ప్రతినిధులతో చర్చించి, వాటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పుడెప్పుడు ఏయే ఎంవోయూలు కుదుర్చుకున్నాం? అవి ఏ స్థితిలో ఉన్నాయి? అమలుకు ఉన్న ఆటంకాలేంటి? వాటి పెట్టుబడి ఎంత? అవి కల్పించే ఉద్యోగాలెన్ని?.. ఇలా ప్రతి అంశం సీఎంవో, ఆయా శాఖల మంత్రులు తెలుసుకునేలా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దానిలో రియల్ టైం అప్‌డేట్ ఉండాలని తెలిపారు. సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టైర్ 2, టైర్ 3 సిటీల్లో ఏర్పాటు చేసిన ఐటీ టవర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

### పాతబస్తీ మెట్రోకు భూసేకరణ పూర్తిచేయండి

హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు పనులకు సంబంధించి మిగిలిన భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైలు పనులపై సమీక్ష సందర్భంగా రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలని స్పష్టంచేశారు. రెండో దశ మెట్రో అనుమతులు, బహదూర్‌గూడ వద్ద హైస్పీడ్ కారిడార్ వరకు మెట్రో విస్తరణ అంశాలపైనా చర్చించారు.

# యుద్ధప్రాతిపదికన అప్రోచ్ రోడ్ల పనులు



**అధికారులు పనులు వేగవంతం చేయాలి..**
**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు**
**అప్రోచ్ రోడ్లతో 300 గ్రామాల సమస్యలకు పరిష్కారం..**
**రోడ్ల నిర్మాణంతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు: కోమటిరెడ్డి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో రూ.98 వేల కోట్లతో రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, వీటిని వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 2028 చివరి నాటికి రోడ్ల నిర్మాణంలో దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. దేశంతో పాటు, ప్రపంచం నలుమూలల నుంచి రోడ్డు కాంట్రాక్టర్లు, బిల్డర్లు హాజరయ్యే ప్రతిష్ఠాత్మక ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌ను వచ్చే నవంబరులో నిర్వహించనున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సు నిర్వహణకు బీజేపీ పాలిత రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ.. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తనకున్న సాన్నిహిత్యం వల్ల రాష్ట్రంలో నిర్వహించేందుకు ఒప్పించానన్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిర్వహణ అనంతరం రాష్ట్రానికి రూ.20 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చే అవకాశముందని చెప్పారు. రూ.148 కోట్లతో నిర్మించనున్న అప్రోచ్ రహదారులతో 300 గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభించనుందని ఆయన తెలిపారు. రూ.20 వేల కోట్లతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధి పనులను చేపడుతున్నామని.. మొత్తం 8 లేన్లతో ఈ రహదారిని విస్తరిస్తున్నామని వెల్లడించారు. మన్ననూరు-శ్రీశైలం మధ్య 52 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రూ.8 వేల కోట్లను కేటాయించామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణానికి రూ.36 వేల కోట్లు మంజూరయ్యాయని, ఇది రాష్ట్రానికి గేమ్ చేంజర్ ప్రాజెక్టు అని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం భూసేకరణ కోసం ఈ నెల 8న రాష్ట్ర వాటాగా రూ.628 కోట్లను భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కు జమ చేశామన్నారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను రూ.941 కోట్లతో చేపడుతున్నామని వివరించారు. ఇందులో కేంద్రం వాటా రూ.741 కోట్లు కాగా.. రాష్ట్రం నుంచి రూ.200 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లను నిర్మించామని మంత్రి తెలిపారు. రోడ్ల నిర్మాణంతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు వస్తాయన్నారు.

### పాలనలో మానవీయ కోణాన్ని మరవొద్దు: భట్టి

పరిపాలనలో మానవీయ కోణాన్ని మరిచిపోవద్దని, ప్రజాసేవలో నైతిక విలువలను పాటించాలని డిప్యూటీ సీఎం భట్టి కొత్తగా విధుల్లో చేరనున్న గ్రూప్-1 అధికారులకు సూచించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రూప్-1కు ఎంపికైన 214 మంది (రెండో బ్యాచ్) అధికారులకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. దీనికి హాజరైన భట్టి మాట్లాడుతూ.. అధికారులు సంతకం చేసే ప్రతి ఫైలు వెనుక సామాన్యుడి ఆశ ఉంటుందని, అలాంటి ఫైళ్లను కేవలం కాగితాలుగా కాకుండా జీవితాలను మార్చే శక్తిగా చూడాలన్నారు.

# ‘ఆర్‌టిసి’ హామీలపై ఇప్పుడు కమిటీలా!

**‘విలీనం’ హామీని మర్చిపోయిన సీఎం**
**సమ్మెకు మా సంపూర్ణ మద్దతు**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఆర్టీసీని నిండా ముంచి ఇప్పుడు కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఎన్నికల ముందు ఊదరగొట్టిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ మాటలు ఎందుకు మర్చిపోయారని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్యను పరిష్కరించాల్సింది పోయి అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కంటే సమ్మెను విచ్ఛిన్నం చేయడానికే రేవంత్ ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని విమర్శించారు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి వందల కోట్ల బకాయిలను విడుదల చేయకుండా ఆర్టీసీని దివాలా తీయించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందన్నారు. సీఎం మొండివైఖరి వీడాలని, తక్షణమే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, 32 డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలనే చూపుతోందని రాంచందర్‌రావు అన్నారు. కమిషన్ విధి విధానాలు, నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడిందన్నారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. కాగా, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు వైఖరేనని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ విమర్శించారు.

# ఎవరిపై ఎలాంటి చర్యలొద్దు

మొదటి పేజీ తరువాయి

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952'లోని సెక్షన్ 3 ప్రకారం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఏకపక్షమో, చట్టవిరుద్ధమో కాదని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, పిటిషనర్లకు తమ వాదనలు వినిపించటానికి తగిన అవకాశం ఇవ్వటంలో కమిషన్ విఫలమైందని, కాబట్టి, పిటిషనర్ల మీద కమిషన్ రికార్డు చేసిన ఆరోపణలు అమలులో ఉండబోవని తెలిపింది. ఆ నివేదిక ఆధారంగా పిటిషనర్ల మీద చట్టప్రకారం చర్యలు తీసుకోవటానికి వీల్లేదని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తీర్పులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'పిటిషనర్లకు వ్యతిరేకంగా విచారణలో కమిషన్ సేకరించిన ఆధారాలను 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952' చట్టం సెక్షన్ 8 బీ ప్రకారం పిటిషనర్లకు అందజేయటమేగాక ఆ ఆరోపణలపై స్పందించటానికి వారికి తగిన సమయం ఇవ్వాలి. కానీ, ఆ అవకాశం వారికి ఇవ్వలేదు.

అంతేకాదు వారి ప్రతిష్ఠను మసకబార్చేలా ఉన్న ప్రతికూల అంశాలను కమిషన్ రికార్డు చేసింది. వాటి మీద స్పందించటానికి కూడా వారికి అవకాశం ఇవ్వలేదు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం' అని ధర్మాసనం పేర్కొంది. స్మితాసభర్వాల్ తన విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నారని, కాబట్టి, ఆమె మీద చర్యలు తీసుకోవచ్చని కమిషన్ పేర్కొందని గుర్తు చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టును నిర్మించటానికి వీలుగా.. నిపుణుల కమిటీ నివేదికను ఎస్కే జోషి కావాలని తొక్కిపెట్టారని, ఆయన మీద కూడా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ తన నివేదికలో తెలిపిన విషయాన్ని ప్రస్తావించింది. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయా పిటిషనర్ల ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయని, వాటి మీద వారికి స్పందించటానికి తగిన సమయం ఇవ్వాల్సిందని అభిప్రాయపడింది.

### వ్యక్తిగత ప్రతిష్ఠ.. జీవించే హక్కుతో సమానం

'వ్యక్తిగత ప్రతిష్ఠ జీవించే హక్కుతో సమానం అంటూ కిరణ్‌బేడీ–ఎల్‌కే అద్వానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంత కీలకమైన ఈ అంశంలో కాళేశ్వరం కమిషన్.. 1952 చట్టంలోని సెక్షన్ 8బీ ప్రకారం పిటిషనర్లకు నోటీసులు ఇచ్చి వారు స్పందించటానికి తగిన సమయం, ఆధారాలు ఇవ్వాలి. కానీ, అలా వ్యవహరించటంలో విఫలమైంది' అని హైకోర్టు ధర్మాసనం తెలిపింది. కేసీఆర్, హరీశ్‌రావులకు కమిషన్ సమన్లు జారీ చేసిన తర్వాత.. వారు తమ మీద ఉన్న ఆరోపణలకు సంబంధించిన పత్రాలను అందజేయాలని కోరారని, కమిషన్ వాటిని అందించినప్పటికీ.. చాలా తక్కువ సమయం ఇచ్చిందని ధర్మాసనం గుర్తు చేసింది. 'సమన్ల జారీ నేపథ్యంలో కేసీఆర్, హరీశ్ తమకు కొన్ని పత్రాలు అందజేయాలని 2025 జూన్ 6న కమిషన్‌ను కోరారు. వారికి అదే నెల 9న ఆ పత్రాలను అందించారు. హరీశ్‌ను 9న విచారణకు రావాలని అంతకుముందు కమిషన్ సమన్లు జారీ చేసింది. అంటే ఆయనను విచారణకు పిలిచిన రోజే పత్రాలను అందించారు. కేసీఆర్‌ను 11న విచారించారు. ఆయా పత్రాలను పరిశీలించి తమ వాదనలు రూపొందించుకోవటానికి తగు సమయం పిటిషనర్లకు ఇవ్వటంలో కమిషన్ విఫలమైంది' అని ధర్మాసనం ఆక్షేపించింది. వారికి కమిషన్ అందించిన పత్రాలు, ఆధారాలు అనేక పేజీలతో కూడినవని, వాటిని అంత తక్కువ సమయంలో పరిశీలించటం సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ విషయంలో ప్రభుత్వం చేసిన వాదనలు సహేతుకంగా లేవని తెలిపింది. కాబట్టే, కమిషన్ నివేదిక ఆధారంగా పిటిషనర్ల మీద చర్యలు తీసుకోవటానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952'లోని సెక్షన్ 3 ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఏకపక్షమో, చట్టవిరుద్ధమో కాదని తెలిపింది. ఈ విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది.



### ఇదీ నేపథ్యం

కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం జరిగింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీలో 12 పిల్లర్లు కలిగిన ఏడో బ్లాకు కుంగింది. ఆ తర్వాత కొద్దిరోజులకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో భారీగా సీపేజీలు బయటపడ్డాయి. 2023 డిసెంబరు 7వ తేదీన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడింది. 2024 మార్చి 14వ తేదీన జీవోనెం.6 ద్వారా జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో.. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల్లో తలెత్తిన సమస్యలపై విచారణకు కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌తో సహా 115 మందిని విచారించి ప్రభుత్వానికి కమిషన్ నివేదిక అందించింది. బ్యారేజీల కుంగుబాటుకు, రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం కలగడానికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నిర్ణయాలే కారణమని కమిషన్ తన నివేదికలో వెల్లడించింది. ఒంటెద్దు పోకడతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారని, బ్యారేజీలు ఎక్కడ కట్టాలనే నిర్ణయంలో తీవ్ర తప్పిదాలు జరిగాయని తెలిపింది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక, మంత్రివర్గం ఉపసంఘం, హైపవర్ కమిటీ.. ఏదీ కూడా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల దగ్గర బ్యారేజీలు కట్టాలని సిఫార్సు చేయలేదని పేర్కొంది. కేసీఆర్‌పై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకునే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని కమిషన్ సిఫార్సు చేసింది. ఈ నివేదికను ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది. అనంతరం, ఈ కేసులో పలు ఏజెన్సీల పాత్ర ఉండటంతో దీనిపై సీబీఐ విచారణ కోరుతూ శాసనసభ తీర్మానం చేసింది.

# సీబీఐ ముందు తేల్చుకుందాం

**ఘోష్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు సమర్థించింది.. కమిషన్ నిగ్గు తేల్చిన అంశాలపైనా అభ్యంతరాల్లేవు**

**సీబీఐ విచారణకు హైకోర్టు తీర్పు అడ్డంకి కాదు: మంత్రి**

**సీబీఐ విచారణకు ముందుకు రండి: మంత్రి పొంగులేటి**

**ఆలస్యమైనా శిక్ష తప్పదు: మహేశ్ గౌడ్**

**నివేదికను కోర్టు తప్పు పట్టలేదు: చామల**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోరాదని హైకోర్టు ఆదేశించిందని, ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యులైన కేసీఆర్, హరీశ్‌రావుకు క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విచారణ కమిషన్ నియామకాన్ని హైకోర్టు పూర్తిగా సమర్థించిందని, కమిషన్ నిగ్గు తేల్చిన అంశాలను కూడా తప్పుపట్టలేదని గుర్తు చేశారు. కాళేశ్వరం నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసులు ఇవ్వలేదనే కారణంగా వాళ్లపై కమిషన్ చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకోవద్దని హైకోర్టు తెలిపిందని, ఇది పూర్తిగా సాంకేతిక అంశమని తెలిపారు. ఈ తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాబోదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మానవ తప్పిదమని, దేశంలోనే అతిపెద్ద విధ్వంసమని, అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందన్నారు. దీనికి బాధ్యులైన వారిని ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తీర్పు కాపీ వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బ్యారేజీ దెబ్బతినడానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి కేసీఆర్ సొంత నిర్ణయాలే కారణమని, ఈ వ్యవహారంలో మరో సూత్రధారి హరీశ్ అని విమర్శించారు. కాగా, కాళేశ్వరంలో అవినీతే జరగలేదంటున్న బీఆర్ఎస్ నేతలు..నిజంగా నిర్దోషులైతే సీబీఐ విచారణకు ముందుకు రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయన్న భయంతోనే వెనుకడుగు వేస్తున్నారని, బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని విమర్శించారు. మేడిగడ్డ కుంగిపోవడం, పంప్‌హౌసులు నీట మునగడం ప్రాజెక్టులో జరిగిన అవినీతికి నిదర్శనాలని పేర్కొన్నారు. నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకూ ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. కాగా, కాళేశ్వరం అవినీతిపై పోరాటంలో రాజీపడే ప్రసక్తేలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో దోషులకు శిక్ష పడడం కాస్త ఆలస్యమవుతుందేమో గానీ.. శిక్ష పడక తప్పదని హెచ్చరించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేపట్టాలన్న డిమాండ్‌తో ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలిపారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్, హరీశ్‌రావు ప్రమేయం లేదని హైకోర్టు చెప్పలేదని, క్లీన్‌చిట్ ఇవ్వలేదని, బీఆర్ఎస్ ఎందుకు సంబరాలు చేసుకుంటుందో అర్థం కావడం లేదని అన్నారు. ఘోష్ నివేదికను హైకోర్టు తప్పు పట్టలేదని, విధానపరమైన లోపాలు ఉన్నాయనే చెప్పిందని గుర్తు చేశారు. ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పు పట్టకపోయినా.. బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోర్టు తీర్పు కాపీ వచ్చిన తర్వాత ఏవిధంగా ముందుకు వెళ్లాలన్నదానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సరిగ్గా ఈ సమయంలోనే ఢిల్లీకి వెళ్లిన హరీశ్.. కాళేశ్వరం విషయంలో మంతనాలు ఏమైనా చేశారా? అని అనుమానాలు వ్యక్తం చేశారు. కాళేశ్వరం వ్యవహారంలో కేసీఆర్‌కు సంబంధం లేదని కోర్టు చెప్పిందా? అని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరంలో అవినీతే జరగలేదన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బయటపడకుండా కేంద్రంలోని బీజేపీ రక్షణ కల్పిస్తోందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం విషయంలో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ అన్నారు. కోర్టు తీర్పు బీఆర్ఎసకు అనుకూలంగా రాలేదని, తాత్కాలికంగా చర్యలు తీసుకోవద్దనే అందులో ఉందని ప్రభుత్వవిప్ అద్దంకి దయాకర్ అన్నారు. బీజేపీతో కలిసిపోతే.. చేసిన తప్పులు మాఫీ అవుతాయని హరీశ్ భావిస్తున్నాడని విమర్శించారు. కానీ, తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం అవినీతిలో ప్రధాన ముద్దాయి హరీశేనని, ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని చనగాని దయాకర్ సూచించారు.

# రేవంత్‌వి చిల్లర రాజకీయాలు

**చిల్లర రాజకీయాలు మాని మేడిగడ్డకు మరమ్మతులు చేయండి: హరీశ్‌రావు**

**హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలకు ముగింపు: కేటీఆర్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవినీతిపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని, దాని ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టొద్దన్న హైకోర్టు తీర్పు రేవంత్‌రెడ్డి సర్కారుకు చెంపపెట్టు అని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ప్రాణాధారమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మాని మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మతులు చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయడం తగదని హెచ్చరించారు. అక్రమ కేసులతో లొంగదీసుకోవాలని చూస్తే భయపడేది లేదని స్పష్టంచేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వమే ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపి, జీవో కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలకు ఎలాంటి విలువ లేదని, ముందుగా గోదావరి– బనకచర్ల లింకుద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలని సూచించారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం గోపులాపూర్ పంచాయతీ పరిధిలోని ఎదుల్లావాడ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో హరీశ్‌రావు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు రాజకీయాలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

### హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలకు ముగింపు: కేటీఆర్

కాళేశ్వరం పథకంపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు హైకోర్టు తీర్పుతో ముగింపు లభించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం హైకోర్టు తీర్పు తర్వాత తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి, కేంద్రానికి సంబంధం లేకపోతే ఓటుకు నోటు కేసును సొలిసిటర్ జనరల్ ఎందుకు ముందుకు తీసుకువెళ్లడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఏనాటికైనా కాంగ్రెస్‌ను 15 కిలోమీటర్ల లోతులో బొందపెట్టి బీజేపీలో చేరడం ఖాయమని అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలపై కాంగ్రెస్ దుర్మార్గులే ఏదో కుట్రచేసి ఉంటారని, ఆ విషయం కూడా నిలకడగా తెలుస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు అడుగుతున్న ప్రతి డిమాండ్ న్యాయమైనదేనని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ నైతిక మద్దతు తెలుపుతుందని కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పెద్దలకు మూటలు అందుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్‌చేసిన వ్యాఖ్యలు గల్లీలో కార్పొరేటర్ మాట ల్లా ఉన్నాయ విమర్శించారు. ఆ మూటలను పట్టుకోవాల్సిన బాధ్యత కేంద్ర హోంమంత్రిది కాదా? అని ప్రశ్నించారు. అమృత్ పథకం నుంచి సింగరేణి వరకు ప్రతి విషయంలో కుంభకోణాలు జరుగుతుంటే కిషన్‌రెడ్డి మౌనంగా ఉంటూ కాంగ్రెస్ మంత్రులతో కలిసి తిరుగుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# కాంగ్రెస్ అసమర్ధతకు కాళేశ్వరం నిదర్శనం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**రేవంత్ రెడ్డి, కేసీఆర్ మధ్య లాలూచీ రాజకీయాలు : బండి సంజయ్**

**సీఎం, మాజీ సీఎం మధ్య డూప్ ఫైట్ : రఘునందన్‌రావు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రఘునందన్‌రావు విమర్శలు చేశారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టులాంటిదని, ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యానికి నిదర్శనమని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దానివల్లే కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి రాగానే కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారం చేపట్టి రెండేళ్లు దాటినా.. ఇరుపార్టీల మధ్య ఉన్న దోస్తీ వల్లే సీఎం రేవంత్ చర్యలు తీసుకోవడం లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు 'డూప్ ఫైటింగ్' చేస్తూ.. 'నేను గిచ్చినట్లు చేస్తా, నువ్వు ఏడ్చినట్లు చెయ్యి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇక, కేసీఆర్‌ను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, ఇరువురి మధ్య లాలూచీ రాజకీయాలు నడుస్తున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం కుంభకోణం అంశంలో రూ.లక్ష కోట్ల అవినీతిపై కాకుండా కేవలం రూ.9వేల కోట్ల పైనే విచారణ జరపాలని ప్రభుత్వం సీబీఐకి లేఖ రాయడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. హైకోర్టులో సరైన వాదనలు వినిపించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

పీసీ ఘోష్ కమిషన్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను పరిశీలిస్తే విచారణను పరిమితం చేసే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు డబ్బుల మూటలు చేరుతున్నాయని, అందుకే ఇక్కడ కేసులు మూసేసేలా కాంగ్రెస్ పార్టీ విచారణను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య డూప్ ఫైట్ జరుగుతోందని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు దుయ్యబట్టారు. పీసీ ఘోష్ కమిషన్ పేరుతో రెండేళ్లు వృథా చేశారని. బాధ్యులకు నోటీసులు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై మాత్రమే సీబీఐ విచారణ అడగడంలో అర్థమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం కట్టిన కంపెనీకే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రాజెక్టును కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రేవంత్‌ను జైల్లో పెట్టి కేసీఆర్ కక్ష సాధిస్తే.. అధికారంలోకి వచ్చిన రేవంత్‌లో తెలంగాణ పౌరుషం ఏడ సచ్చిందో? తెలియట్లేదని అన్నారు. కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కేసీఆర్ కుమార్తె కవిత చెప్పినప్పటికీ సీఎం రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంమంత్రికి సీఎం రేవంత్ మూడు లైన్ల లేఖ రాయాలని డిమాండ్ చేశారు.

# 'ఓటుకు నోటు' కేసు విచారణ మే 20కి వాయిదా

### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** 'ఓటుకు నోటు' కేసులో విచారణను సుప్రీంకోర్టు మే 20వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల నియామావళి చట్టాల కింద విచారించాలని కోరుతూ 2021, జూలై 22 ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఈ కేసు నుంచి తన పేరును తొలగించాలని కోరుతూ అదే ఏడాది ఏప్రిల్ 13న సండ్ర వెంకట వీరయ్య వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ రెండు పిటిషన్లను కలిపి జస్టిస్ జే.కే.మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌ల ధర్మాసనం బుధవారం విచారించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూత్రా, ప్రతివాదుల తరఫున ఆర్యమ సుందరం విచారణకు హాజరయ్యారు. తొలుత ఆర్యమ సుందరం వాదనలు వినిపిస్తూ.. అవినీతి నిరోధక చట్టం –1988లోని సెక్షన్ 12 సహా పలు సెక్షన్ల కింద దాఖలైన 'మహేంద్ర కుమార్ రాంచంద్ర జన్‌రావు వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో జస్టిస్ మనోజ్ మిశ్రానేతృత్వంలోని ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసిందని తెలిపారు. ఆ కేసుతో ఓటుకు నోటు కేసుకు పోలిక ఉందని చెప్పారు. ఆ తీర్పు వచ్చే వరకు వేచి చూద్దామని గతంలో ధర్మాసనం స్పష్టం చేసిందని గుర్తు చేశారు. మరో రెండువారాల్లో ఆ తీర్పు వచ్చే అవకాశం ఉన్నందున ఈ పిటిషన్ల విచారణను వాయిదా వేయాలని కోరారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం కేసు విచారణను మే 20వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఓటుకు నోటు కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున న్యాయవాది వికాస్ సింగ్ హాజరయ్యారు. ఇంప్లీడ్ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకొని పిటిషనర్లకు నోటీసు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా, సిద్దార్థ్ లూథ్రా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మే 20వ తేదీనే ఇంప్లీడ్ పిటిషన్ పైనా నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# సముద్రగర్భ కేబుళ్లను ధ్వంసం చేస్తాం

మా ఓడరేవుల దిగ్బంధనం ఆపకపోతే దాడి తప్పదు

ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరిక

మా శత్రువుకు సాయం చేస్తే.. మీ చమురు క్షేత్రాలుండవ్

పొరుగు దేశాలకు అల్టిమేటం.. హోర్ముజ్‌లో ఉద్రిక్తత

బుధవారం నాలుగు వాణిజ్య నౌకలపై దాడులు

గుజరాత్‌కు రావాల్సిన చమురు ట్యాంకర్ నిర్బంధం

కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగించిన ట్రంప్

ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనం కొనసాగిస్తామని స్పష్టీకరణ

శుక్రవారం లోపు రెండో దఫా చర్చలుంటాయని ఆశాభావం

ఓడిపోబోయేవారు షరతులు విధించలేరు

తదుపరి చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్




**వాషింగ్టన్/ టెహ్రాన్, ఏప్రిల్ 22:** తన ఓడరేవులను అమెరికా దిగ్బంధించటంతో చమురు విక్రయం ఆగిపోయి ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఇరాన్.. దిగ్బంధనాన్ని వెంటనే ఆపకపోతే పర్షియన్ గల్ఫ్‌లోని సముద్ర గర్భ ఇంటర్నెట్ కేబుళ్లను ధ్వంసం చేస్తామని బుధవారం హెచ్చరించింది. ఈ మేరకు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఓ ప్రకటన చేసింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో గత ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైన తర్వాత సముద్ర గర్భ ఇంటర్నెట్ కేబుళ్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ప్రకటించటం ఇదే తొలిసారి. ఈ కేబుళ్లు ధ్వంసమైతే చాలాదేశాల్లో ఆర్థిక వ్యవస్థలు స్తంభించిపోతాయి. కాగా, తన శత్రువుకు సహాయం చేసే దేశాలపై భీకరమైన దాడులు చేస్తామని ఐఆర్‌జీసీ తేల్చి చెప్పింది. 'ఇరాన్‌పై దాడులు చేసేందుకు మా పొరుగున ఉన్న దేశాలు శత్రువుకు తమ భూ భాగాలను వాడుకొనేందుకు అవకాశం ఇస్తే.. ఆయా దేశాలు వారి చమురు ఉత్పత్తిని శాశ్వతంగా వదిలేసుకోవాల్సి వస్తుంది' అని ఐఆర్‌జీసీ వైమానిక దళం అధిపతి జనరల్ మాజిద్ మౌసవీ హెచ్చరించారు. మరోవైపు హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం నాలుగు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీ దాడులు చేసింది. లైబీరియా పతాకంతో గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న ఎపమినోడ్స్‌అనే ట్యాంకర్‌తోపాటు ఎంఎస్ సీ ఫ్రాన్సిస్కా అనే మరో నౌకను అదుపులోకి తీసుకొని ఇరాన్‌కు తరలించింది. ఈ చర్యను ఇరాన్ అధికారిక ఫార్స్ న్యూస్, టాస్నిమ్ న్యూస్ సంస్థలుసమర్థించుకున్నాయి. ఆ నౌకలు ఇరాన్ బలగాల హెచ్చరికలను లెక్కచేయపోవటం వల్లే అదుపులోకి తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నాయి. జలసంధి గుండా వాణిజ్య నౌకలు వెళ్లాలంటే కచ్చితంగా తమ అనుమ తి తీసుకోవాలని ఇరాన్ నేవీ బుధవారం ఎక్స్ వేదికగా ప్రకటించింది. మరో రెండు నౌకలపై ఐఆర్‌జీసీ ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపిందని యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సంస్థ వెల్లడించింది. కాగా, ఇరాన్ పోర్టులను అమెరికా నిర్బంధించటానికి ముందే ఆ దేశానికి చెం దిన 34 చమురు నౌకలు రూ. 8,400 కోట్ల విలువైన చమురుతో హోర్ముజ్ నుంచి బయటకు వెళ్లిపోయాయని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా సంస్థ పేర్కొంది.

### కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నా: ట్రంప్

ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని నిరవధికంగా పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య ఈ నెల 8న కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గడువు బుధవారంతో ముగిసింది. అంతకుముందే పాకిస్థాన్‌లో రెండోదఫా చర్చల కోసం ట్రంప్ విశ్వప్రయత్నాలు చేశారు. తమ ప్రతినిధి బృందాన్ని పాక్‌కు పంపుతున్నట్లు ఆదివారం ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసేలోపు ఇరాన్ శాశ్వత శాంతి ఒప్పందానికి ముందుకు రాకపోతే ఆ దేశంలోని ప్రతి విద్యుత్ ప్లాంటును, ప్రతి వంతెనను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. అయినా ఇరాన్ స్పందించకపోవటంతో కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియటానికి కొద్దిసేపటి ముందు దానిని నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం రెండుగా చీలిపోయిందని, వారు కలిసిపోయి చర్చలకు ముందుకొచ్చేందుకే ఈ అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. అయితే, ఇరాన్ నౌకాశ్రయాల దిగ్బంధనాన్ని మాత్రం కొనసాగిస్తామని వెల్లడించారు. తమ నౌకాదళం ఇరాన్ రేవులను దిగ్బంధించటంతో ఆ దేశానికి రోజుకు దాదాపు రూ. 4,600 కోట్లకుపైగా నష్టం వస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఇరాన్ ప్రభు త్వం తీవ్రమైన నిధుల కొరత ఎదుర్కొంటోందని.. సైనికులకు, పోలీసులకు జీతాలూ చెల్లించలేకపోతోందని చెప్పారు. హోర్ముజ్ జలసంధిని మూసేశామని పైకి చెప్తూ.. దానిని తెరవాలని ఇరాన్ నేతలు ప్రాధేయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇరాన్‌తో రెండో దఫా చర్చలు శుక్రవారం లోపు ప్రారంభం కావచ్చని సూచనప్రాయంగా తెలిపారు.

### ఓడిపోబోయేవారు షరతులు పెట్టలేరు: ఇరాన్

ట్రంప్ ప్రకటనను ఇరాన్ ఎద్దేవా చేసింది. 'కాల్పుల విరమణ పొడిగింపు అనేది ఆకస్మిక దాడు ల కోసం సమయం తీసుకొనే ఎత్తుగడ. ట్రంప్ నిర్ణయంలో అర్థమే లేదు. ఓడిపోబోయేవారు షరతుల ను పెట్టలేరు. మా రేవులను నిరవధికంగా దిగ్బంధించటం బాంబులు వేయటం కంటే తక్కువేం కాదు. అందుకు మా సైనిక ప్రతిస్పందన కచ్చితంగా ఉంటుంది. ఇక ఇరాన్ స్వయంగా చొరవ తీసుకొనే సమయం ఆసన్నమైంది' అని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహ మ్మద్ బఘర్ ఘాలిబఫ్ సలహాదారు మహదీ మొహమ్మదీ బుధవారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. తమ పోర్టులపై అమెరికా దిగ్బంధనాన్ని తొలగించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఇరాన్ ప్రభుత్వం లేఖ రాసింది. తమ పోర్టుల ను దిగ్బంధించటం కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘన కిందికే వస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అన్నారు. ఇదిలా ఉండగా లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య దాడులు మళ్లీ మొదలయ్యాయి. హెజ్బొల్లా ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై బుధవారం రాకెట్లు ప్రయోగించటంతో.. ఆ దేశం వైమానిక దాడులు చేసింది. కాగా, ఇరాన్ నుంచి ఇరాక్‌కు దాదాపు 500 మిలియన్ డాలర్లను తీసుకెళ్తున్న ఓ విమానాన్ని అమెరికా అడ్డుకున్నట్లు సమాచారం.



# ఉగ్రవాదానికి తలొగ్గే ప్రస్తకే లేదు

## పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళులర్పించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ఉగ్రవాదం ముందు భారతదేశం తలొగ్గే ప్రసక్తే లేదని, ఉగ్రవాదులు ఏ రూపంలో వచ్చినా బదులు చెప్పి తీరుతామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగి బుధవారానికి ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో నాటి దాడిలో ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, వివిధ పార్టీల నేతలు బుధవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు తమ సానుభూతి తెలియజేశారు. 2025 ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిని ప్రపంచమంతా తీవ్రం గా ఖండించింది. అనంతరం భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసింది. కాగా, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటానికి తామంతా కట్టుబడి ఉన్నామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే ఎలాంటి చర్యకైనా బదులు చెప్పి తీరుతామని భారత సైన్యం స్పష్టం చేసింది. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతోందని రాసి ఉన్న ఓ డిజిటల్ పోస్టర్‌ను ఆర్మీ ఎక్స్ లో పోస్టు చేసింది. మరోవైపు.. పహల్గాం ఉగ్రదాడికి ఏడా ది పూర్తయిన సందర్భంలో ఇజ్రాయెల్ కూడా స్పందించింది. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటున్నామని, బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నామని ఇజ్రాయెల్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి గిడియాన్ సార్ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేసే పోరాటానికి ఇజ్రాయెల్ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ కూడా పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. '

# ఆచారాలపై తీర్పులివ్వలేం

నైతికతకు, ప్రజలకు నష్టం కలిగించనంతవరకూ కాదనలేం

ప్రభుత్వ జోక్యంపై సార్వత్రిక ప్రమాణాలు నిర్ణయించలేం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ఒక మతానికి సంబంధించిన ఆచారం అవసరమా? కాదా? అని నిర్ణయించే ప్రమాణాలను ప్రకటించటం అసాధ్యమేమీ కాకపోయినా చాలా కష్టమైన విషయమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నైతికతకు, శాంతిభద్రతలకు, ప్రజల ఆరోగ్యానికి నష్టం చేయనంతకాలం.. ఒక మతంలోని ఓ ప్రత్యేకమైన వర్గం అనుసరించే ఆచారాన్ని కాదనలేమని స్పష్టం చేసింది. సదరు వర్గానికి తమవైన సంప్రదాయాలను అనుసరించే హక్కు రాజ్యాంగం ప్రకారం ఉంటుందని తెలిపింది. శబరిమలతోపాటు దేశంలోని పలు ఆలయాల్లో మహిళల ప్రవేశంపై ఆంక్షలు, మతవిశ్వాసం, ప్రాథమిక హక్కులు తదితర అంశాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని 9 మంది సభ్యుల ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. బుధవారం సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదితోపాటు పలువురు వాదనలు వినిపించారు. ఒక ప్రత్యేక సమూహం తమ దేవుడిని ఎలా కొలుచుకోవాలన్నది ఆ సమూహానికే వదిలేయాలని, వారి విశ్వాసాల్లో జోక్యం చేసుకోవటం వల్ల సమస్య లు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. భక్తులు తమకు నచ్చిన దేవుడితో భావోద్వేగాలతో అనుసంధానమై ఉంటారని, ఆ భావోద్వేగాలను దెబ్బతీస్తే భక్తులు తీవ్రంగా స్పందిస్తారని తెలిపారు. మతం పేరుతో ఏదైనా అవినీతి, అన్యాయం వంటిది జరిగినప్పుడు కోర్టులు జోక్యం చేసుకోవచ్చుగానీ.. అటువంటిదేమీ లేనప్పుడు జోక్యం అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'మేం వేరు.. మీరు వేరు. మీ ఆలయాలకు మేము రాబోము. మా ఆలయాలకు మీరు రావద్దు అంటూ విభజన రేఖలు గీయటం వల్ల హిందూ సమాజానికి నష్టం వాటిల్లుతుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వివక్షలను తొలగించటానికే రాజ్యాంగంలో ఆర్టికల్ (2)(బీ)ని చేర్చి.. ధార్మిక సంస్థలు, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం కల్పించే సంస్కరణలు అమలు చేశారని గుర్తు చేశారు. అయితే, సంస్కరణల పేరిట మతాచారాల్లో ప్రభుత్వం జోక్యంపై సార్వత్రిక ప్రమాణాలను నిర్ణయించలేమని, అవి కేసును బట్టి మారుతుంటాయని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

# నేడు క్యాబినెట్ భేటీ

ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు,మెట్రో స్వాధీనం, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై కీలక నిర్ణయాలకు అవకాశం

ఇందిరమ్మ కుటుంబ బీమా విధివిధానాల ఖరారు?

కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీల అభ్యర్థిత్వం, సీపెక్ సర్వే వివరాలపై మంత్రివర్గంలో చర్చ

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నిర్వహణపై కూడా..

**హైదరాబాద్, ఏప్రిల్ 22 :** ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గం గురువారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సచివాలయంలో ఈ భేటీ జరగనుంది. ఆర్టీసీ సమ్మె, హైకోర్టు తీర్పుతోపాటు మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనం, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల నిర్వహణ, ఇందిరమ్మ కుటుంబ బీమా విధి విధానాల ఖరారు తదితర అంశాలపై ఈ భేటీలో నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్న 32 సమస్యలపై మంత్రివర్గం చర్చించనుంది. అన్ని అంశాలను పరిశీలించి సమ్మె పరిష్కారానికి నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై కూడా మంత్రివర్గం చర్చిస్తుందని అంటున్నారు. అదే సమయంలో ఇతర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలు, పీఆర్సీ నివేదికలు, పెండింగ్ డీఏలు, ఫిట్‌మెంట్ ప్రకటించాలంటూ చేస్తున్న ఉద్యోగ సంఘాల డిమాండ్లపైనా నిర్ణయం తీసుకునే అవకాశం కూడా ఉంది. ఇక, పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ఈ అంశంలో తదుపరి చర్యలపై మంత్రి వర్గం చర్చించనుంది. ఇక, ఏప్రిల్ 30వ తేదీలోగా హైదరాబాద్‌లోని మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి చెల్లించాల్సిన బకాయిలు, ఇతరత్రా రుణాల కోసం రూ. 13వేల కోట్లను రుణంగా తీసుకోనున్నారు. ఈ రుణం ఇచ్చేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. రుణ సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన తర్వాత రుణాన్ని తీసుకుంటారు. మరోపక్క, రాష్ట్రంలోని కోటి 15లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. జూన్ 2 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పథకం విధివిధానాల ఖరారుపై మంత్రివర్గంలో చర్చించనున్నారని తెలిసింది. ఇక, ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల నిర్వహణపై కూడా మంత్రిమండలి గురువారం కీలక నిర్ణయం తీసుకో నుందని సమాచారం. జనగణన ప్రక్రియకు ఇబ్బంది లేకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జూన్ 2న నిర్వహించాల్సిన ప్రత్యేక కార్యక్రమాలపైనా మంత్రులు చర్చించనున్నారు. అలాగే, సనత్‌నగర్ టిమ్స్, భారత్ ఫ్యూచర్ సిటీలోని ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాల ప్రారంభానికి తీసుకోవాలని చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇదేకాక, కోదండరాం, అజారుద్దీన్‌ను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రతిపాదించగా.. దానిపై గవర్నర్ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై కూడా చర్చించే అవకాశముంది. అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారం, ధాన్యంసేకరణతోపాటు ప్రభుత్వం విడుదల చేసిన కుల సర్వే (సీపెక్)కి సంబంధించిన అంశాలపైనా చర్చించనున్నారు. అలాగే పలు కంపెనీలకు భూముల కేటాయింపు, సీఎస్ఆర్ ఫండ్ పెంపు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది.

# ఏఐసీసీ చీఫ్ ఖర్గేకు నోటీసులు

కఠిన పదాలతో ఖర్గేకు ఈసీ నోటీసు.. ఇది రాజ్యాంగంపై దాడి: కాంగ్రెస్

ఖర్గే ప్రచారంపై నిషేధం విధించండి: ఈసీకి బీజేపీ వినతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బుధవారం ఈసీ నోటీసు జారీ చేసింది. ప్రధాని మోదీని 'టెర్రరిస్టు' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై 24 గంటల్లో వివరణ ఇవ్వాలంటూ కఠినమైన పదాలతో నోటీసు ఇచ్చింది. తమిళనాడు, బెంగాల్ ఎన్నికలకు ఒకరోజు ముందు నోటీసు జారీ కావడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్‌లో స్పందించారు. 'ఈసీ రాజ్యాంగ సంస్థ. కాని, దాని ప్రవర్తన రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లు, అవమానిస్తున్నట్లు ఉంది. దీనికి ప్రధాన బాధ్యత సీఈసీదే. ప్రధాని, హోం మంత్రి చెప్పినట్ల ఈసీ ఆడుతోంది' అని రమేశ్ ఆరోపించారు. దీనికి ముందు కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కిరెన్ రిజుజు, అర్జున్ రామ్ మేఘ్వాల్, పలువురు బీజేపీ నేతల బృందం ఎన్నికల సంఘం ఫుల్ బెంచ్‌ను కలిసింది. ఖర్గే ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించాలని విజ్ఞప్తి చేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు ఎన్నికల నియమావళిని పూర్తిగా ఉల్లంఘించడమేనంటూ సవివరణాత్మక ఫిర్యాదును ఈసీకి అందజేసింది. ఖర్గే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆదేశించాలని కోరింది. దీనికి ముందు హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీని అవమానించడం అంటే ఆయనను ప్రేమించే, మద్దతు ఇచ్చే కోట్లాది మంది ప్రజలను అవమానించడమే' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



# తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం

**రుద్రప్రయాగ్/న్యూఢిల్లీ, ఏప్రి ల్ 22:** సుప్రసిద్ధ కేధార్ నాథ్ ఆలయ ద్వారాలు బుధవారం శాస్త్రోక్తంగా తెరుచుకున్నాయి. ఈ పవిత్రఘట్టాన్ని చూసేందుకు దేశవిదేశాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రధాని మోదీ పేరు మీద ఆయన మొదటి పూజ నిర్వహించడం విశేషం. భక్తుల రాకతో ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కాగా, చార్‌ధామ్ యాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# బీహార్ ఎంపీ పప్పు యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు

## బిహార్ ఎంపీ పప్పూయాదవ్ నోటి దురుసు

**మాల్డా (పశ్చిమ బెంగాల్), ఏప్రిల్ 22:** రాజకీయ నేతలు, మహిళలపై బిహార్ స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. మహిళలకు 33% రిజర్వేషన్ అంశంపై ఇటీవల పప్పూ యాదవ్ స్పందిస్తూ.. మహిళలను పురుష నేతలు ఆకలిగొన్న జంతువుల్లా చూస్తుంటారని పరుష వ్యాఖ్యలు చేశారు. అక్కడితో ఆయన ఆగలేదు. "రాజకీయ నేతల పడక గదుల్లోకి వెళ్లకుండా ఈ దేశంలోని 90% మంది మహిళలు కనీసం రాజకీయాల్లోకి అడుగుపెట్టలేరు" అంటూ మరింత అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీనిపై బిహార్ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సుమోటోగా పప్పూ వ్యవహారాన్ని విచారణకు స్వీకరించింది. 'మీ సభ్యత్వం తొలగించాలని లోక్‌సభ స్పీకర్‌ను ఎందుకు కోరరాదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వండి' అంటూ నోటీసులు జారీచేసింది. అయినా, వెనక్క తగ్గని పప్పూ బుధవారం కమిషన్‌పైనా నోటి దురుసు ప్రదర్శించారు. "నాకు నోటీసులివ్వడానికి మీరెవరు? ఎవరికోసం ఇదంతా చేస్తున్నారు? అద్దాల గదుల్లో బతికేవాళ్లు ఎదుటివాళ్లపై రాళ్లు వేయకూడదు" అంటూ మండిపడ్డారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# శ్రీలక్ష్మీనృసింహస్వామి కళ్యాణోత్సవములకుహాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, ప్రజాదీవెన** : శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, మట్టపల్లి మహా క్షేత్రం, మఠపల్లి నందు శ్రీ స్వామివారి తిరు కల్యాణ మహోత్సవములు, ది.29.04.2026 నుండి 04.05.2026 వరకు నిర్వహించుటకు గాను ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత శాఖల అధికారులతో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం లోని వి సి హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇట్టి కళ్యాణ మహోత్సవమునకు విచ్చేయు వేలాది మంది భక్తులకు ఎటువంటి ఆటంకములు జరగకుండా మిషన్ భగీరథ శాఖ నిరంతరం నీటి సరఫరా చేయాలని, పోలీస్ శాఖ వారిని పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపు మరియు ఒక అంబులెన్స్ సిద్ధముగా ఉంచే విధముగా ఏర్పాటు చెయ్యాలని, ఆర్టీసీ కళ్యాణ మహోత్సవ ములకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని , విద్యుత్ శాఖ సరఫరాకు ఆటంకం కలగకుండా నిరంతరం సరఫరా ఉండే విధంగా చూడాలని, మట్టపల్లి గ్రామపంచాయతీ దేవాలయ పరిసర ప్రాంతాలు పారిశుధ్యం చేయుటకు, ఫైర్ సర్వీస్ వారిని ఫైర్ ఇంజన్ స్టాండ్ బై చేయుటకు, సాగర్ సిమెంట్ మరియు నాగార్జున సిమెంట్ వారి సహకారంతో భక్తులకు స్నాక్స్ అందించుట, దేవస్థానం వారు క్యూలైన్స్ ఏర్పాటు మరియు పార్కింగ్ స్థలంలో సీసీ కెమెరా ఏర్పాటు, వృద్ధులకి, దివ్యాంగులకు ఉచిత ఆటో ఏర్పాటు మొదలగునవి పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసి నదిగా సూచనలు చేశారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లి రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి యొక్క సహాయ సహకారాలు సేవా దృక్పథంలో అందించి శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవములు విజయవంతం చేయుటకు కోరినారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జడ్పీ సీఈఓ డి శిరీష, ఆర్డిఓ వి.శ్రీనివాసులు , కె భాస్కర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే భాస్కర్, నల్గొండ, దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా ధరిత్రి, ప్రకృతిని కాపాడండి

**నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ అప్పీల్**



**ప్రజా దీవెన నల్లగొండ:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారణంగా దరిత్రితోపాటు, ప్రకృతి పెను విప త్తును ఎదుర్కొంటున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిం చాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృ భూమి" దినోత్సవాన్ని పుర స్కరిం చుకొని బుధవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జి ల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని కేంద్రీయ విద్యాలయ వద్ద ఆయన జండా ఊపి ప్రారం భించా రు. అనంతరం విద్యార్థులు, మీడియా ను ఉ ద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల ప్రపంచం పెను ప్రమాదంలో చి క్కుకుందని, దీనివల్ల వాతావరణ, జల, భూమి కాలుష్యాలు ఏర్పడు తున్నాయని అన్నారు. మానవ త ప్పిదాలు, వివాదాల వల్ల మనుష లతో పాటు, జంతుజాలానికి కూ డా ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్లాస్టిక్ వినియోగం అనంతరం డీ కంపోస్టు చేయకపోవడం వల్ల ఇది భూమితోపాటు, ప్రకృతిని నాశనం చేస్తున్నదని, దీని నుండి బయట పడేందుకు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తు న మొక్కలు నాటి దరిత్రిని సంరక్షిం చుకోవాల్సిన బాధ్యత ఉందని అ న్నారు. మొక్కలు నాటి సంరక్షించ డంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని త గ్గించడం, ఒక వేళవాడినట్లైతే తిరి గి దానిని వినియోగించడం, రీసైకి ల్, చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలని, ఈ నినాదం ప్రతి గృ హానికి వెళ్లే లా చూడాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉ ందని, అప్పుడే మనం భూమిని, ప్రకృతిని కాపాడ గలుగుతామని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ప్రతి ఒక్కరూ బయటికి, లేదా మార్కెట్ కు వెళ్లేటప్పుడు త ప్పనిసరిగా కాటన్ చేతి సంచులు వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కు బదులు స్టీల్ లేదా మట్టి బాటి ల్స్ వాడడం, ప్లాస్టిక్ మెటీరియల్ వాడకుండా చూడాలని, ఈ విష యంపై అన్ని చోట్ల అవగాహన క ల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణా ళికలో భాగంగా అన్నిచోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రకృతిని కా పాడే అంశంపై పెద్ద ఎత్తున ప్రచా రం నిర్వహించాలన్నారు. అంత ర్జాతీయ మాతృభూమి దినోత్స వం" సందర్భంగా ప్రతి ఒక్కరు భూ మి కి ప్రతిరూపమైన అమ్మను గు ర్తుంచుకోవా లన్నారు. ప్రతి ఒక్క రూ ప్రకృతిని కాపాడు కునే ప్రయ త్నం చేయాలని, అప్పుడే మనం అనుకున్న అందమైన జీవితాన్ని గడపగలుగు తామన్నారు.డి ఎఫ్ ఓ రాజశేఖర్, జిల్లా యువ జన ,క్రీడల అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసు లు, జిల్లా సైన్స్ అధికారి ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ర్యాలీకి హాజ రైన వారందరి చేత "అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవ" ప్రతిజ్ఞను చేయించారు. అంతేకాక అంతర్జా తీయ మాతృభూమి దినోత్సవంపై రూపొందించిన గోడపత్రికను ఆవి ష్కరించారు. కలెక్టర్ అధికారు లు విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యా లీ నిర్వహించారు.




# కోదాడకు అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయాలి

**నిర్మాణంలో ఉన్న కోర్టు భవనానికి నిధులు మంజూరు చేయాలి**



**ప్రజా దీవెన, కోదాడ:** కోదాడలో అదనపు జిల్లా న్యాయస్థానాన్ని మంజూరు చేయాలని కోరుతూ కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు కలిసి బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నేతృత్వంలో హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జి మాధవి దేవి, బిల్డింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు జడ్జిలు కార్తీక్ విజయ సేన రెడ్డి లను వారి ఛాంబర్‌లో భేటీ అయ్యారు. కోదాడలో కేసుల సంఖ్య మరియు భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని వారు వివరించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు, న్యాయవాదులకు ఎంతో సమయం, వ్యయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అలాగే కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ట్రెజరర్ కోదూరు వెంకటేశ్వరరావు, కల్చరల్ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు దేవబత్తిని నాగార్జున, సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, నాగు బండి కృష్ణమూర్తి, అబ్దుల్ రహీం, కేఎల్ఎన్ ప్రసాద్, ఈసీ మెంబర్లు రంజాన్ పాషా, ధనలక్ష్మి, హేమలత,బాదె దుర్గ తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ






**ప్రజా దీవెన నల్లగొండ:** నల్లగొండ జి ల్లా కేంద్రంలోని రాంనగర్‌లోని పా త మోనా కాలేజీ ప్రాంగణంలో ఉ న్న మైనారిటీ బాలికల రెసిడెన్షియ ల్ పాఠశాల మరియు కళాశాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బుధ వారం ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అ మలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లా న్‌లో భాగంగా జిల్లాలో సంక్షేమ వా రోత్సవాలు ఉత్సాహంగా కొనసా గుతుండగా, జిల్లా కలెక్టర్ పాఠశా లలో జరుగుతున్న రోజువారీ కా ర్యక్రమాలు, విద్యార్థినులకు అం దుతున్న వసతులను స్వయంగా పరిశీలించారు. పాఠశాల భవనం అంతటా పరిశీ లించిన కలెక్టర్, కొన్ని చిన్నపాటి మ-రమ్మతుల అవసరాన్ని గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డైనిం గ్ హాల్ ,స్టోర్ రూమ్, వంటగది లో కూరగాయలను పరిశీలించారు. కి చెన్ చెత్త, చెదారం లేకుండా ప రి శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పా రు. వేసవి సెలవుల సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాల మూసే సమయంలో ఎక్స్పరి డేట్ అయి పోయిన వంట సరుకులు తీసే యాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభం లోపు మైనర్, మేజర్ రిపేర్లను చేయించు కోవాలని చెప్పారు.అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి మా ట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దే శించుకుని వాటి సాధనకు పట్టు దలతో కృషి చేయాలని సూచిం చారు. సివిల్ సర్వీసెస్ సాధించా లనే ఆశయంతో ఉన్న విద్యార్థిను లను ప్రోత్సహిస్తూ వారికి అవసర మైన స్టడీ మెటీరియల్ మరియు పుస్తకాలను జిల్లాయంత్రాంగం తర ఫున అందిస్తామని హామీ ఇచ్చా రు.

విద్యార్థినులు తల్లిదండ్రులకు రో డ్డు భద్రతపై అవగాహన కల్పించా లని, ద్విచక్ర వాహనాలు నడిపేట ప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరిం చేలా ప్రోత్సహించాలని కలెక్టర్ చె ప్పారు. సంక్షేమ వారోత్సవాల సం దర్భంగా నిర్వహించిన వ్యాసర చన, క్విజ్, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థిను ల కు బహుమతులు అందజేసి అభి నందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయేందర్ రె డ్డి, మైనారిటీ రెసిడెన్షియల్ ఆర్ సి ఓ శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ షా హీన్ షేక్, ఉ పాధ్యాయులు, వి ద్యార్థినులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ప్రాముఖ్యతపై మీడియా సభ్యులకు అవగాహన

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్: నల్ల గొండ జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో జి ల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడి యా సభ్యులకు హెల్మెట్ ప్రాముఖ్య తపై ప్రత్యేకంగా అవగాహన కల్పిం చారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్ర తి ఒక్కరు తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించా లన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గా యాలు మరియు ప్రాణనష్టం తగ్గిం చడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషి స్తుందని తెలిపారు.మీడియా స మాజంలో ముఖ్యమైన పాత్ర పోషి స్తుందని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో మీడియా మిత్రులు ముందుండాలని జిల్లా ఎ స్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం గు రించి ప్రజలకు సరైన సమాచారం చేరవేసి, ప్రతి ఒక్కరికి హెల్మెట్ ధ రించే అలవాటు ఏర్పడేలా అవ గాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. అ నంతరం, శాంతలక్ష్మి ఫౌండషన్ కం బాలపల్లి ఉపేందర్, మన్నెం యాద గిరి గార్ల సహకారంతో రోడ్డు భద్రత ను ప్రోత్సహించే భాగంగా జిల్లా ఎ స్పీ చేతుల మీదుగా మీడియా స భ్యులకు హెల్మెట్లు పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ విని యోగంపై ప్రజల్లో మరింత చైత న్యం పెంపొందుతుందని అధికారు లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ర మేష్, నల్గొండ డిఎస్పీ శివరాం రె డ్డి, ఎస్బి సీఐ రాము,వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య,ఉమెన్స్ పోలిస్ స్టేషన్ సీఐ కరుణాకర్,ఇతర పోలీస్ అ ధి కారులు మరియు మీడియా ప్రతిని ధులు పాల్గొన్నారు.




# నిరుపేద వృద్ధ దంపతులకు అండగా నిలిచిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్



**శాలిగౌరారం, ఏప్రిల్ 22 :** శాలిగౌరారం మండలం రామగిరి గ్రామానికి చెందిన గుండా రామ్మూర్తి-బిక్షమమ్మ నిరుపేద వృద్ధ దంపతులకు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఒకప్పుడు అందరికీ సహాయం చేస్తూ గౌరవంగా బ్రతికిన ఈ దంపతులు, ప్రస్తుతం దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వీరికి ఇంట్లో కరెంట్ సౌకర్యం కూడా లేక చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఎవరైనా పెడితే తప్ప కడుపు నిండని స్థితిలో ఉన్న వీరి పరిస్థితి చూసి ఫౌండేషన్ సభ్యులు చలించిపోయారు. వెంటనే స్పందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఇంటికి వెళ్లి బియ్యం బస్తా, కూరగాయలు, నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులను అందజేశారు. "వీరి పరిస్థితి చూసి కన్నీళ్లు ఆగలేదు. సమాజంలో ఇలాంటి వారికి అందరూ అండగా నిలవాలి" అని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

# న్యాయస్థానం సాక్షిగా అపురూపమైన అమ్మప్రేమ

## 110 ఏళ్ల తల్లికోసం అన్నదమ్ముల ఆరా టం

**ప్రజా దీవెన, సౌదీ:** నేటి కాలంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల ను భారంగా భావించి, అనాథాశ్ర మాల్లో వదిలేసే వార్తలు మనం ని త్యం చూస్తూనే ఉంటాం. కానీ, సౌ దీ అరేబియాలోని రియాద్ హైకోర్టు లో చోటుచేసుకున్న ఒక సంఘటన కళ్లు తెరిపించేలా, గుండెలను కది లించేలా ఉందంటే అతిశయోక్తి కా దు. ఆస్తి కోసం కొట్లాడుకునే అన్న దమ్ములను చూశాము కానీ,తల్లిని తమ వద్దే ఉంచుకోవాలని కోర్టు మెట్లు ఎక్కిన ఇద్దరు వృద్ధ సోద రుల కథా కమామీషు ఇలా ఉంది. రియాద్ హైకోర్టులో ఒక విచిత్రమై న కేసు విచారణకు వచ్చింది. పిటి షనర్ల వయస్సు చూసి జడ్జి ఆశ్చ ర్యపోయారు. ఒకరికి 80 ఏళ్లు కా గా మరొకరికి 70 ఏళ్లు. ఆస్తి గొడవ అనుకుని ఫైళ్లు తిరగేసిన జడ్జికి, కే సు అసలు ఉద్దేశ్యం తెలిశాక ది మ్మతిరిగిందని చెప్పవచ్చు. గత 4 0 ఏళ్లుగా 110 ఏళ్ల వృద్ధురాలైన తల్లి, తన పెద్ద కొడుకు దగ్గరే ఉం టూ వస్తోంది. అతడు కంటికి రె ప్ప లా తల్లిని కాపాడుకుంటున్నాడు. అయితే, చిన్న కొడుకు బాధ వేరు. తన తల్లిని తన వద్దకు పంపమని, సంవత్సరాలుగా వేడుకుంటున్నా అన్న ఒప్పుకోవడం లేదు. చివరకు గత్యంతరం లేక తమ్ముడు కోర్టును ఆశ్రయించాడు. కోర్టులో ఉ ద్వేగభ రితమైన సన్నివేశంగా నిలిచింది. జడ్జి ఇద్దరినీ పిలిచి రాజీ పడమని కోరారు. కానీ, ఇద్దరూ తగ్గేదే లేద న్నారు. "తల్లి నా దగ్గరే ఉండాలి" అని ఇద్ద రూ మొండిగా పట్టుబట్టారు. గొడ వ తేలక, చివరికి స్ట్రెచర్‌పై తల్లిని కోర్టుకు తీసుకొచ్చారు. జడ్జి ఆ త ల్లిని అడిగారు, "అమ్మా! ఎవరి దగ్గ ర ఉండాలని ఉంది?" అని. అప్పు డు ఆ వృద్ధురాలి సమాధానం అం దరినీ నిశ్చేష్టులను చేసింది. నాకు ఇద్దరు కొడుకులు సమానమే. ఏ ఒ క్కరి మనసును నేను గాయపర చ లేను.

మీరే నిర్ణయం తీసుకోండి, మీరు ఎక్కడికి పంపితే అక్కడికే వెళ్తాను అనడం కొసమెరుపు. ఇక కోర్టు ఇద్దరు సోదరుల ఆరోగ్య పరిస్థితిని, ఇతర పరిస్థితులను ప రిగణనలోకి తీసుకున్న జడ్జి, తల్లి ని తమ్ముని వద్ద ఉండాలని తీ ర్పు నిచ్చారు. కోర్టు తీర్పు వినగానే ఆ పెద్దన్న ఒక్కసారిగా అక్కడే కుప్ప కూలిపోయాడు. అది ఓటమి వల్ల కలిగిన బాధ కాదు, తల్లికి దూరమ వుతున్నానన్న వేదన కావడంతో నే. ఈ రోజుల్లో తల్లిదండ్రులను పో షించలేక వేధించే వారు, వృద్ధాశ్ర మాలకు తరలించే వారు ఈ ఉ దం తం నుండి పాఠం నేర్చుకోవాలి. త ల్లిదండ్రుల పాదాల కింద స్వర్గం ఉ ంటుందన్నది కేవలం మాటలకే పరిమితం కాకూడదు. నేటి సమా జంలో విలువలు కరువవుతున్న తరుణంలో, మన పిల్లలకు చిన్న ప్పటి నుండే తల్లిదండ్రుల పట్ల ఉం డాల్సిన గౌరవప్రదమైన ప్రేమను నే ర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ అపురూపమైన సంఘట నమానవత్వానికి, మాతృప్రేమకు నిదర్శనంగా నిలిచిందని చెప్పవ చ్చు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

## సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు



**సూర్యాపేట, ప్రజాదీవెన :** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం. డిపో ముందు సమ్మెలో పాల్గొన్న కార్మికులనుద్దేశించి సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 32 డిమాండ్స్ తో సమ్మెకు దిగిన కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని మీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్స్ న్యాయబద్ధమైనవి వీటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆర్టీసీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉ న్నప్పుడు ఆర్టీసీ ఉద్యోగులు 53 రోజులు సమ్మె చేశారని వారి డిమాండ్లను పరిష్కరించకపోగా కెసిఆర్ అహంకార పూరితమైన నిర్ణయాన్ని తీసుకొని కార్మికులను కొందరిని తీసివేయడం కూడా జరిగిందన్నారు. అలాంటి తప్పు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు చేయకుండా వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికులు సమ్మె చేస్తుంటే పోటీగా బస్సులు నడిపించడం మంచిది కాదన్నారు. జేబీఎం బస్సులను కూడా ప్రభుత్వమే కొని ఆర్టీసీలో విలీనం చేయాలని కోరారు. ప్రభుత్వం పంతాలకు పోకుండా ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్టీసీ నాయకులు సేవ్య, నాయకులు ఎండి పాషా, ఎడెల్లి శ్రీకాంత్, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వంగమర్తిలో బాలల చట్టాలపై అవగాహన సదస్సు



**శాలిగౌరారం, ఏప్రిల్ 22 :** శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి, బాలల చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్యవివాహాల వల్ల బాలికలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ సకినాల వరలక్ష్మి నర్సయ్య తెలిపారు. గ్రామాల్లో బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అక్రమ దత్తతలు, మిషన్ వాత్సల్య పథకం, బాల్యవివాహాల దుష్ప్రభావాలపై సర్పంచ్, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది తల్లిదండ్రులకు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో గ్రామస్థాయి కమిటీల పాత్ర కీలకమని, బాలలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకినాల వరలక్ష్మి నర్సయ్య, ఉప సర్పంచ్ ఆయిలపాక శ్రీనివాస్, గ్రామ పాలన అధికారి శ్రీరాములు, గ్రామ పోలీసు అధికారి లింగయ్య, వార్డు మెంబర్లు ఎర్ర రమణ, నూక మహేష్, వాక సుజాత, రాయవరపు గోపి, పూలపాక మంగమ్మ, ఆశా వర్కర్ దేగల పద్మ, సంఘ బంధం సభ్యురాలు కొరివి నాగమణి, సూపర్‌వైజర్ జ్యోతి, బాలల పరిరక్షణ కమిటీ సభ్యురాలు అశ్విత, ఎన్జీవో ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు అమృతమ్మ, సీహెచ్ పద్మావతి, గ్రామ పెద్దలు, కిశోర బాలికలు మరియు అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



**ప్రజా దీవెన ,తుంగతుర్తి :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పవిత్రమైనదని ఎంఈఓ బోయిని లింగయ్య, పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు జితేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో పోతరాజు చంద్రశేఖర్ అధ్యక్షతన ఎస్సీ కాలనీలో ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు రౌతు శ్రీదేవి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీమతి రౌతు శ్రీదేవి 40 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ దిశానిర్దేశం చేయడంలో కీలకంగా పని చేశారని, ఎంతోమంది విద్యార్థులను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం సమాజ సేవలో రాణించాలని కోరారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న శ్రీమతి రావు తో శ్రీదేవి మాట్లాడుతూ తన ఉపాధ్యాయ సర్వీసులు తనకు సహకరించిన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల సిబ్బందికి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నేర్చుకుని మంచి పౌరులుగా పేరుపొందాలని అన్నారు. తాము విద్య నేర్పిన విద్యార్థులు మంచి భవిష్యత్తు పొంది ఉన్నత ఉద్యోగాలలో ఉన్నప్పుడు వారిని చూసి ప్రతి ఉ పాధ్యాయులు ఎంతో సంతోషిస్తారని అన్నారు. అనంతరం రౌతు శ్రీదేవి మాధవరావు దంపతులను ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మేధావులు, గ్రామస్తులు ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ టి యు నాయకులు గుజ్జ భాస్కర్, గోపగాని ఉపేందర్, ఎర్ర హరికిషన్, మండల విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఎలుక కృష్ణారెడ్డి, గుండేటి లక్ష్మణరావు, తాళ్లపల్లి యాదగిరి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మౌనిక, పులుసు పుల్లయ్య, కాసం మల్లయ్య, లక్ష్మి, సురేందర్ రావు, సుమతి, సుచిత, లతోపాటు పలువురు పాల్గొన్నారు

# విప్లవ పోరాటాలు వర్ధిల్లాలి



**ప్రజా దీవెన,కోదాడ:** విప్లవ పోరాటాలు వర్ధిల్లాలని ఆ మహనీయుల పాటలు సీపీఐఎంఎల్ నాయకులు పిలుపునిచ్చారు వై నరసింహారావు పిలుపునిచ్చారు బుధవారం పట్టణంలోని స్థానిక స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ యం యల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ 57 వ, ఆవిర్భావ దినం,, లెనిన్ పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ పతాకాన్ని అయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీలో రివిజనిజానికి, నయా రివిజనిజనికి వ్యతిరేకంగా పార్లమెంటరీ పంథాను తిరస్కరిస్తూ దున్నేవానికి భూమి అనే నినాదంతో 1969 లో విప్లవకారుల నాయకత్వం లో సిపిఐ(యంయల్) పార్టీ పురుడుపోసుకుందని, అది మార్క్సిస్టు మహోపాధ్యాయుడు రష్యా విప్లవ ధృవతార కామ్రేడ్ లెనిన్ పుట్టినరోజు కావడం విశేషం అని అన్నారు. స్వతంత్ర భారతావనిలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గ ప్రభుత్వాలు విఫలమయ్యాయని దేశంలో దోపిడీ, పీడన అసమానత,అణిచివేతలు నేటికీ తీవ్రస్థాయిలో ఉ న్నాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలు పోరాడి సాదించు కున్న అనేక చట్టాలను కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా మార్చి కార్మికుల కర్షకులకు ద్రోహం చేస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని, ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడుతూ మతాన్ని రాజకీయంలోకి చొప్పిస్తు మతోన్మాదాన్ని సృష్టిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలొ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో వైఫల్యం చెందిందనిఅన్నారు.ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ,వారి సమ్మెకు మద్దతు తెలియజేశారు. దోపిడి అసమానతలు లేని సమాజ స్థాపనకు,విప్లవోద్యమ పోరాటాలే శరణ్యమని గుర్తు చేస్తూ మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి, రైతు కూలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోదాడ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల బైఠాయింపు

## ఆర్టీసీ కార్మికుల సమ్మెతో డిపోకు పరిమితమైన బస్సులు




**ప్రజా దీవెన కోదాడ :** రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ జేఏసీ పిలుపులో భాగంగా కోదాడ డిపో ఎదుట డ్రైవర్లు, కండక్టర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. బుధవారం ఉదయం డిపో గేటు వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన తమ న్యాయ-ంమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల పొట్ట కొట్టవద్దని డిమాండ్ చేశారు. పోలీసులు చేరుకుని ఆందోళనకారులను అడ్డుకున్నారు. డిపో ఎదుట ధర్నా చేయడం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, తక్షణమే అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు సిబ్బందికి స్పష్టం చేయడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది.డిపో వద్ద నిరసన తెలపడానికి అనుమతి లేదని, తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరించారు. బస్సులు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**శాలిగౌరారం, ఏప్రిల్ 21:** శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి, గణేష్ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు చింత దనుంజయ్య, పెరుమాండ్ల నరేష్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి నిమ్మల కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి తిరుపారి మల్లయ్య, మండల కార్యదర్శి బెల్లి వీరభద్రం, మండల అధికార ప్రతినిధి బోడ విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య, పడాల రమేష్, మండల సహాయ కార్యదర్శి నిమ్మల కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోల్దాసు నరేష్, వార్డు సభ్యులు తాందారి శ్రీవాణి వెంకటేష్, తండ సురేష్, బండమీది గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు యానాల వీరారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు వంగూరి వెంకన్న, కంది మహేష్, కడారి అంజయ్య, కప్పల లింగయ్య, తాటిపాముల నర్సింహ, యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు వేముల సాయి కుమార్, నిమ్మల మధు, బొల్లికొండ సందీప్, చిల్లంశెట్టి సాయి గణేష్, గుదె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశంకరులూ రామానుజులూ ఇరువురూ సనాతన ధర్మ రథానికి ప్రధాన చక్రాలు

## ఘనంగా భగవద్రామానుజుల జయంతి వేడుకలు



**ప్రజా దీవెన, కోదాడ:** అనంతగిరి రోడ్డులో గల రంగడి గుడి లో శారదా సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో,అర్చక బృంద సంయుక్త నిర్వహణ లో బుధవారం రామానుజాచార్యుల వారి జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు ఈ సందర్భంగా హనుమదుపాసకులు.. శ్రీమాన్ వంగీపురం పవన్ కుమారాచార్యుల మాట్లాడుతూ.. జగద్గురు ఆదిశంకరుల వారి అద్వైత సిద్ధాంత స్ఫూర్తి తోనే.. భగవద్రామానుజుల వారు విశిష్టాద్వైత సిద్ధాంత వ్యాప్తిని విస్తృతం గా చేశారన్నారు. శారదా సాహితీ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు సుశర్మ మాట్లాడుతూ.. సనాతన ధర్మ భవనానికి.. ఆదిశంకరుల వారు, రామానుజుల వారూ,ద్వైత సిద్ధాంత కర్త మధ్వాచార్యుల వారు పునదిరాళ్ళ వంటివారన్నారు.. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు,దేవాలయ పాలకమండలి సభ్యుల తో పాటుగా..నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, దరూరి సింహాద్రి,,పెన్షనర్ సంఘ నాయకులు ..వేనేపల్లి శ్రీనివాసరావు,,యెర్నేని శ్రీమన్నారాయణ, పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు.

# నల్లగొండలో పెను విషాదం

## గుర్రంపోడు రోడ్డుపై కారు బైక్ ఢీకొన్ని ముగ్గురు దుర్మరణం

**ప్రజా దీవెన గుర్రంపోడు:** నల్లగొండ జిల్లాలో ఈ సాయంత్రం పొద్దు పో యిన తర్వాత జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర వి షాదాన్ని నింపింది. గుర్రంపోడు మండలం వద్దిరెడ్డిగూడెం శివారు లో అతివేగం ప్రాణాలను బలితీసు కుంది. ఈ ఘటనలో ఇద్దరు బైక్ ప్ర యాణికులతో పాటు, కారులో ప్ర యాణిస్తున్న మరో వ్యక్తి కూడా మృతి చెందారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం నల్లగొండలో జరిగిన ఒ క కార్యక్రమానికి హాజరై తిరిగి దేవ రకొండ వైపు వెళ్తున్న కియా సెల్టోస్ కారు (టీూ 05 ఖీూ 2277), వద్దిరె డ్డిగూడెం శివారుకు చేరుకోగానే అ దుపు తప్పింది. కారు డ్రైవర్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని న డపడంతో, అటుగా మల్లేపల్లి వైపు నుండి వస్తున్న స్ప్లెండర్ మోటార్ సైకిల్ (టీూ 05 జుఎ 2192)ను వేగం గా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రత ఎంత ఉందంటే బైక్‌పై ప్రయాణిస్తున్న నర్సింగ్ ధ నుంజయ, నర్సింగ్ మధుబాబు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కో ల్పోయారు. కారులో ప్రయాణిస్తు న్న మరెడ్డి బాల్ రెడ్డి కూడా తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మర ణించాడు.

## క్షతగాత్రులకు చికిత్స.. రంగం లోకి ఎస్పీ

ప్రమాదంలో కారులో ప్రయాణిస్తు న్న మరెడ్డి అలివేలు, మాలె వెంకట మ్మ మరియు మాలె మంజుల తీ వ్రంగా గాయపడ్డారు. స్థానికుల స మాచారంతో స్పందించిన అధికా రులు వెంటనే వారిని చికిత్స నిమి త్తం తరలించారు. ఘటనా స్థలా న్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించా రు. ప్రమాదం జరిగిన తీరును, పరి స్థితులను అడిగి తెలుసుకున్న ఎ స్పీ, ఘటనపై కేసు నమోదు చేసి లోతైన విచారణ చేపట్టాలని ఎస్. ఐ వెంకన్నను ఆదేశించారు. మృ తుల కుటుంబాల్లో విషాదఛాయ లు అలుముకున్నాయి. ప్రయాణాల్లో అతివేగం ఎంతటి ప్ర మాదాలకు దారితీస్తుందో ఈ ఘట న మరోసారి హెచ్చరించింది. ఈ మేరకు గుర్రంపోడు పోలీసులు కే సు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# దళారులకు వడ్లు అమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ చీఫ్ బీర్ల అయిలయ్య రైతులకు సూచించారు. తుర్కపల్లి మండలం పెద్దతండా, పల్లెపహాడ్, మాదాపూర్ గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్ల విక్రయంలో రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ వడ్లను అమ్మి అధిక లాభాలను పొందాలన్నారు. తక్కువ ధరకు దళారులకు వడ్లు అమ్మి మోసపోకుండా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వడ్లు విక్రయించి మద్దతు ధర, బోనస్ పొంది అధిక లాభాలు ఆర్జించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్యా మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## మండుతున్న ఎండలు.. అత్యవసరమైతేనే బయటకు రండి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బీర్ల శంకర్**



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో.. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బీర్ల శంకర్ సూచించారు. ఎండల నుండి ఉపశమనం పొందేందుకు యాదగిరిగుట్టలో 'బీర్ల టీం' ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతలు పెరిగి వేడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు ఎక్కువగా నమోదవుతున్న కారణంగా.. సరైన జాగ్రత్తలు పాటిస్తే ఈ ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చని పేర్కొన్నారు. అధిక వేడి కారణంగా శరీరం చెమట ద్వారా నీటిని కోల్పోతుందని, తద్వారా డీహైడ్రేషన్ ఏర్పడి తలనొప్పి, అలసట ఎక్కువై హీట్ స్ట్రోక్‌కు దారి తీస్తుందని హెచ్చరించారు. తగినంత నీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోవచ్చని, తద్వారా హీట్ స్ట్రోక్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం 12 గంటల లోపు పనులన్నీ ముగించుకుని ఇడ్లకు చేరుకోవాలని, తిరిగి సాయంత్రం 4 గంటల తర్వాతే ఏవైనా పనులుంటే బయటకు వెళ్లాలని సూచించారు. ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమను తామే రక్షించుకోవాలని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆస్పత్రి పాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ ఆకుల నరసింహ, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వినోద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండు నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి, ఉపాధ్యక్షుడు బూడిద భాస్కర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ సలాం, కౌన్సిలర్ మధు తదితరులు ఉన్నారు.

## ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్ర మాదంలో 11 మంది సజీవదహనం

**ప్రజా దీవెన, ఉత్తర్ ప్రదేశ్ :** ఉత్త ర్ ప్రదేశ్‌లోని మీర్జాపూ-ర్‌లో జరిగిన ఒక భీకర రోడ్డు ప్రమాదం ఆ ప్రాం తాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. కారు మరియు బొలెరో వాహనాలు బలంగా ఢీకొన్న ఘటనలో ఒక్కసా రిగా మంటలు చెలరేగి, 11 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయా యి. వివరాల్లోకి వెళ్తే స్థానికులు అందించిన సమాచారం ప్రకారం వే గంగా దూసుకొచ్చిన రెండు వాహ నాలు అదుపుతప్పి ఒకదానికొకటి బ లంగా ఢీకొన్నాయి. ఈ ప్రమా దం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు అంటుకున్నాయి. వాహ నాల తలుపులు తెరుచుకోకపోవ డం లేదా మంటల తీవ్రత ఎక్కువ గా ఉండటంతో అందులో ఉన్నవా రు బయటపడే అవకాశం చిక్కకుం డానే సజీవదహనమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటా హుటిన ఘటనా స్థలానికి చేరు కు ని మంటలను ఆర్పే ప్రయత్నం చే శారు. అప్పటికే వాహనాలు పూర్తి గా దగ్ధమయ్యాయి. మృతుల వివ రాలు, వారు ఏ ప్రాంతానికి చెంది నవారనే అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. వాహనాల వేగ మా లేక సాంకేతిక లోపమా అనే కోణంలో పోలీసులు విచారణ ప్రా రంభించారు. మృతదేహాలు పూర్తిగా కాలిపో వ డంతో వారిని గుర్తించే ప్రక్రియ కష్ట తరంగా మారింది. దీని కోసం డిఎ న్ఏ పరీక్షలు లేదా ఇతర పద్ధతుల ను అనుసరించే అవకాశం ఉంది. ఈ దారుణ ఘటనపై స్థానికులు తీ వ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల కోసం అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మరి న్ని వివరాలు పూర్తి స్థాయి విచార ణ తర్వాతే తెలిసే అవకాశం ఉంద ని స్థానిక పోలీస్ అధికారులు చెబుతున్నారు.

# తమిళనాడులో నేడు పోలింగ్

**234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు**

**పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

**బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడల పోలింగ్ ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ :** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీనటుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతాని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్లు మంది పురుషులు, 1.75 కోట్లు మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

## పేద విద్యార్థినుల ఉన్నతికి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల కృషి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** గ్రామీణ పేద విద్యార్థినులు ఉన్న త విద్యలో ముందుకు వెళ్ళడానికి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నా యని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లోతెలంగాణ సోషల్ వె ల్ఫేర్ రెసిడెంటల్ డిగ్రీ కాలేజ్ ఉమె న్ చర్లపల్లి 2026--27 విద్యా సం వత్సరానికి సంబంధించిన అడ్మిష న్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థినులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని కా లేజీలో చేరాలని పిలుపునిచ్చా రు.

కాలేజీలో అందుబాటులో ఉన్న కోర్సులు బి.ఏ (ఎజ్రూ),బీకాం (కం ప్యూటర్ అప్లికేషన్స్), బీకాం (బిజి నెస్), బీఎస్సీ (ఫ్రూజ), బీఎస్సీ (వీ ౹ాజూ), బీఎస్సీ (మీజూ), బీఎస్సీ (ద్గీ..జ), బీఎస్సీ (వ్గీ..జ) అన్ని కోర్సులు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సి స్ట మ్ (జదీజూ) విధానంలో నిర్వహిం చబడుతున్నాయని ప్రిన్సిపల్ తెలి పారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం విద్యార్థిను లు సంబంధిత కాలేజీని సంప్రదిం చాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప వి్త్రవా ణికర్ష, వైస్ ప్రిన్సిపాల్ నీలి మారె డ్డి ,అడ్మిషన్ కమిటీ సభ్యులు అప ర్ణ, డాక్టర్ ఏ. అన్నపూర్ణ, కాలే జీ అధ్యాపకులు, అడ్మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గొర్రెలు మృతితో నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ అద్దంకి బైపాస్ లో డీసీఎం ఆక్సిడెంట్ ద్వారా పది గొర్రెలు మృ తి చెందగా ఇంకో ఐదు గాయాల పాలు అయినవి జీవనాధారం కో ల్పోయిన గొర్రెల కాపరి మన్నె కో టిలింగాన్ని ప్రభుత్వం ఆదుకోవాల ని సిపిఎం పట్టణ కార్యదర్శి దం డెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశా రు. బుధవారం మధ్యాహ్నం అద్దం కి బైపాస్ లో పెద్ద బండ నుండి గొ ర్రెల మేపుకుంటూ బైపాస్ దాటు తుండగా హైదరాబాదు నుండి మి ర్యాలగూడ వెళ్తున్న డీసీఎం అతి వేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న గొర్రెలను యాక్సిడెంట్ చేయడం జరిగింది. బుధవారం మరణించిన ఆ గొర్రెలను పరిశీలించి గొర్రెల కా పరి మన్నె కోటిలింగాన్ని పరా మ ర్శించి ఓదార్చడం జరిగింది. ఆ ప్ర మాదంలో పది గొర్రెలు మృతి చెం దాయని మరోవైపు గాయాలు అయినాయని మొత్తం సుమారు మూడు లక్షలు విలువ కలిగిన గొర్రెలు కోల్పోయాడని అన్నారు. అద్దంకి బైపాస్ లో రోడ్ సేఫ్టీ సిగ్నల్స్ లేకపోవడం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు భద్రత అధికారులు అద్దంకి బైపాస్ పై రేడియం లైట్స్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, ఎఫ్సిఐ పెద్ద బండ నుండి వ్యవసాయ పొలాల వైపు పోయే దారి దగ్గర అండర్ ప్రోస్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా సత్తయ్య డిమాండ్ చేశారు. ఆర్థికంగా నష్టపోయిన మన్నె కోటిలింగం కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెద్ద బండ ప్రాంత టిఆర్ ఎస్ నాయకులు ముక్కముల వెం కన్న, సిపిఎం నాయకులు మన్నె శంకరయ్య, రైతులు, గొర్రెల కాపరులు ముక్కముల లింగయ్య, జక్కల కృష్ణ, దొడ్డోని శ్రావణ్ గోగుల మల్లయ్య కర్నాటి లక్ష్మీనా రాయణ నల్లబోతు రవి తదిత రులు ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె కు సిపిఎం మద్దతు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఎం మద్ద తిస్తుందని ఆ పార్టీ నల్లగొండ ప ట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్త య్య తెలిపారు. బుధవారం సుం దరయ్య భవన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు యాజమాన్యానికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో వారి కోరికలు అనేక రూపంలో వినతిపత్రాలు ఇచ్చి నిరసన తెలియజేశారని, వారి కోరికలు సమంజసమని ఆయన అన్నారు. కార్మికుల కోరుతున్న మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీ నేపథ్యంలో కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేటు వారికి కాకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్న డిమాండ్ల న్యాయమైనవి అని వారు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు 2017 నుండి చెల్లించాల్సిన ఏరియర్స్ చెల్లించాలని పిఆర్సి ని అమలు చేయాలని వారు కోరారు. ఆర్టీసీలో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం జరగాలన్నారు. గతంలో కెసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కార్మికులు కోరేది గొంతెమ్మ కోరికలు కావని వారికి కావాల్సిన కనీస సౌకర్యాలని అడుగుతున్నారని వీటిని అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్యంలో యూనియన్ లు పెట్టుకొని హక్కు అందరికి ఉన్నదని ఆర్టీసీలో యూనియన్లు అనుమతించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, అద్దంకి నర్సిం హ, ఊట్కూర్ మదూసుధన్ రెడ్డి,గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ లాగేసుకుంది

## లఖ్‌నవూకు వరుసగా నాలుగో ఓటమి

## రాణించిన జడేజా, ఆర్చర్




లఖ్‌నవూ: సమష్టిగా చెలరేగిన రాజస్థాన్ రాయల్స్ రెండో స్థానానికి ఎగబాకగా.. బ్యాటర్ల వైఫల్యంతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. ఐపీఎల్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 40 పరుగుల తేడాతో లఖ్‌నవూను చిత్తు చేసి.. రెండు వరుస ఓటముల తర్వాత గెలుపుబాట పట్టింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 159/6 స్కోరు చేసింది. రవీంద్ర జడేజా (29 బంతుల్లో 2 ఫోర్లు, ఓ సిక్స్‌తో 43 నాటౌట్), యశస్వీ జైస్వాల్ (12 బంతుల్లో 4 ఫోర్లతో 22), హెట్‌మయర్ (22) ఫర్వాలేదనిపించారు. షమి, ప్రిన్స్, మొహిసిన్ తలో 2వికెట్లు పడగొట్టారు. ఛేదనలో లఖ్‌నవూ 18 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలింది. మిచెల్ మార్ష్ (55) అర్ధ శతకం వృథా అయింది. ఆర్చర్ 3.. బర్గర్, బ్రిజేశ్ చెరో 2 వికెట్లు తీశారు. జడేజా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

టపటపా..: మార్ష్ పోరాడినా.. రాజస్థాన్ బౌలర్ల దెబ్బకు క్రమం తప్పకుండా వికెట్లు చేజార్చుకొన్న లఖ్‌నవూ మరో మ్యాచ్‌లో ఓడింది. ఛేదనలో ఓపెనర్ ఆయుష్ బదోని (0)తోపాటు కెప్టెన్ రిషభ్ పంత్ (0), మార్‌క్రమ్ (0) డకౌట్ కావడంతో.. 11/3తో జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో పూరన్ జతగా నాలుగో వికెట్‌కు 43 రన్స్ జోడించిన మార్ష్.. హిమ్మత్ సింగ్ (15)తో కలసి ఐదో వికెట్‌కు 37 రన్స్ జోడించి గెలుపుపై ఆశలు రేపాడు. కానీ, హాఫ్ సెంచరీ చేసిన మార్ష్‌ను బర్గర్ అవుట్ చేయగా.. ముకుల్ చౌదరి (7)తోపాటు షమి (6)ని బ్రిజేశ్ పెవిలియన్ చేర్చడంతో లఖ్‌నవూ ఓటమి ఖరారైంది. మయాంక్ (5), మొహిసిన్ (0)ను ఆర్చర్ వెనక్కి పంపాడు.

### ఆదుకొన్న జడేజా:

పేసర్ షమి దెబ్బకు పవర్‌ప్లేలోనే తడబడినా.. జడేజా ఆదుకోవడంతో రాజస్థాన్ పోరాడగలిగే స్కోరు చేయగలిగింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్స్‌కు ఓపెనర్లు జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ (8) తొలి వికెట్‌కు 32 పరుగుల భాగస్వామ్యంతో దూకుడైన ఆరంభాన్నే ఇచ్చారు. అయితే, 32 పరుగుల స్కోరు వద్ద వరుసగా టాప్-3 వికెట్లను చేజార్చుకొన్న రాయల్స్.. ఒక్కసారిగా కష్టాల్లో పడింది. మూడో ఓవర్‌లో జైస్వాల్, జురెల్ (0)ను షమి పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్‌ను మెయిడెన్ చేసిన మొహిసిన్.. వైభవ్ వికెట్‌ను చేజిక్కించుకొన్నాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ (20)ను ప్రిన్స్ వెనక్కిపంపగా.. దూకుడుగా ఆడే ప్రయత్నం చేస్తున్న హెట్‌మయర్‌ను మొహిసిన్ క్యాచవుట్ చేశాడు. ఈ దశలో జడేజా, ఫెరీరా (20) ఆరో వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేయడంతో.. 15వ ఓవర్‌లో టీమ్ స్కోరు సెంచరీ మార్క్ దాటింది. ఫెరీరాను ప్రిన్స్ అవుట్ చేసినా.. ఇంపాక్ట్ ప్లేయర్ శుభమ్ దూబే (19 నాటౌట్)తో కలసి జడేజా స్కోరు బోర్డును నడిపించాడు. మయాంక్ వేసిన ఆఖరి ఓవర్‌లో జడ్డూ 4,4,6తో 20 పరుగులు పిండుకోవడంతో.. టీమ్ స్కోరు 160కి చేరువైంది.

### స్కోరుబోర్డు

రాజస్థాన్: జైస్వాల్ (సి) పంత్ (బి) షమి 22, వైభవ్ సూర్యవంశీ (సి) దిగ్వేశ్ (బి) మొహిసిన్ 8, జురెల్ (సి) పంత్ (బి) షమి 0, పరాగ్ (సి) పూరన్ (బి) ప్రిన్స్ 20, హెట్‌మయెర్ (సి) ప్రిన్స్ (బి) మొహిసిన్ 22, జడేజా (నాటౌట్) 43, ఫెరీరా (సి) మొహిసిన్ (బి) ప్రిన్స్ 20, శుభమ్ దూబె (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు: 5; మొత్తం: 20 ఓవర్లలో 159/6; వికెట్ల పతనం: 1-32, 2-32, 3-32, 4-62, 5-77, 6-110; బౌలింగ్: షమి 4-0-30-2, ప్రిన్స్ 4-0-29-2, మొహిసిన్ 4-1-17-2, మయాంక్ 4-0-56-0, దిగ్వేశ్ రాఠి 4-0-26-0.

లఖ్‌నవూ: మార్ష్ (సి) పరాగ్ (బి) బర్గర్ 55, బదోని (రనౌట్) 0, పంత్ (సి) జురెల్ (బి) బర్గర్ 0, మార్‌క్రమ్ (సి) జురెల్ (బి) ఆర్చర్ 0, పూరన్ (సి) ఫెరీరా (బి) జడేజా 22, హిమ్మత్ (బి) బిష్ణోయ్ 15, ముకుల్ (సి) పరాగ్ (బి) బ్రిజేశ్ 7, షమి (బి) బ్రిజేశ్ 6, మయాంక్ (సి) జురెల్ (బి) ఆర్చర్ 5, దిగ్వేశ్ రాఠి (నాటౌట్) 2, మొహిసిన్ (బి) ఆర్చర్ 0; ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం: 18 ఓవర్లలో 119 ఆలౌట్; వికెట్ల పతనం: 1-9, 2-10, 3-11, 4-54, 5-91, 6-105, 7-111, 8-113, 9-119, 10-119; బౌలింగ్: ఆర్చర్ 4-1-20-3, బర్గర్ 4-0-27-2, బ్రిజేశ్ 3-0-18-2, జడేజా 4-0-29-1, రవి బిష్ణోయ్ 3-0-23-1.



# సోదరుడితో విభేదాలపై కృనాల్ రియాక్షన్

ఐపీఎల్‌లో పాండ్య బ్రదర్స్ (కృనాల్- హార్దిక్) సందడి అంతా ఇంతా కాదు. ఈ సోదరులు ఇద్దరు తమ ప్రదర్శనతో ఈ లీగ్‌లో ఉత్తమ ప్లేయర్లుగా ఎదిగారు. కెరీర్ తొలినాళ్లలో ఈ ఇద్దరూ ముంబయి ఇండియన్స్‌కే ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత ఒక్కరు ఒక్కో టీమ్‌కు ఆడుతున్నారు. అయితే ప్రత్యర్థులుగా బరిలోకి దిగినప్పటికీ పాండ్య బ్రదర్స్ స్పోర్ట్స్ స్పిరిట్ మెచ్చుకునేలా ఉంటుంది. మైదానం బయట కూడా వీళ్లద్దరూ ఇంకా ప్రేమగా ఉండేవారు. అయితే ఈ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు ఇటీవల ప్రచారం సాగుతోంది. మరోవైపు, కొంతకాలంగా ఈ ఇద్దరూ మునుపటిలా క్లోజ్‌గా కూడా ఉండడం లేదు. కొన్ని నెలలుగా ఒకే ఫ్రేమ్‌లో పాండ్య బ్రదర్స్ అసలు కనిపించింది లేదు. కనీసం సోషల్ మీడియాలోనైనా ఒకరినొకరు పలకరించుకున్నదీ లేదు. అయితే రీసెంట్‌గా ముంబయి ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో కృనాల్ ఆర్సీబీకి, హార్దిక్ ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు ఎదురుపడ్డప్పుడు మాట్లాడుకుంటారేమో అని అభిమానులు ఎదురుచూశారు. కెమెరాలు కూడా వీళ్లిద్దర్నీ ఫోకస్ చేశాయి. కానీ మ్యాచ్ సందర్భంగా ఎదురుపడినప్పటికీ పాండ్య బ్రదర్ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు. దీంతో అన్నదమ్ముళ్ల మధ్య విభేదాలు నిజమేనని అంతా అనుకుంటున్నారు! అయితే తమ సోదరుల మధ్య అంతా సవ్యంగా లేదన్న వార్తలపై కృనాల్ స్పష్టతనిచ్చాడు. తాజాగా అతడు ఆర్సీబీ ఇన్‌సైడర్స్ మిస్టర్ నాగ్స్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో 'గతేడాది నువ్వు నా షోకు రాలేదు. అప్పుడు నేను ఫోన్ చేస్తే నువ్వు ఫ్యామిలో బిజీగా ఉన్నానని చెప్పావు. అంటే ఆర్సీబీ నీ ఫ్యామిలీ కాదా?' అని అడిగాడు. దీనికి కృనాల్ 'ఆర్సీబీ కూడా నా ఫ్యామిలీనే. నేను చెప్పాను కానీ నువ్వు సరిగ్గా విననట్లు ఉన్నావు. అయితే ఇంట్లో అనేకమంది ఫ్యామిలీ మెంబర్స్ ఉంటారు. కానీ ఒక్కోసారి ఒకరిని మిస్ అవుతాము' అని అన్నాడు. దీనికి నాగ్స్ వెంటనే 'మీ సోదరుడి లాగానే' అని అన్నాడు. దీనికి కృనాల్ నవ్వేశాడు. ఈ క్రమంలోనే తమ బ్రదర్స్ మధ్య అంతా సవ్యంగానే ఉందా? అని కృనాల్‌ను నాగ్స్ అడిగాడు."మీ ఇద్దరి మధ్య అంతా బాగానే ఉందా? లేదా ఏమైనా గొడవలు జరుగుతున్నాయా?" అని అడగ్గా, కృనాల్ ఒక్కసారిగా నవ్వేశాడు. అప్పుడు హోస్ట్ "కేన్, అండర్‌టేకర్ కూడా కొన్నిసార్లు గొడవ పడతారు అది కామనే" (రెజ్లర్లను ఉద్దేశించి) అని వ్యాఖ్యానించాడు. దీనికి "అంతా బాగానే ఉంది" అని కృనాల్ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అన్మదమ్ముళ్ల మధ్య గొడవలు అన్న ప్రచారానికి ఫుల్ స్టాప్ పడినట్లే అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# దిల్షాన్ మదుశంక ఐపీఎల్ అరంగేట్రం




సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతూ దిల్షాన్ మదుశంక మంగళవారం (ఏప్రిల్ 21న) ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతను తన దేశం శ్రీలంకకు చెందిన పథుమ్ నిస్సంకను అవుట్ చేయడం ద్వారా తన మొదటి ×ఐపీఎల్ వికెట్‌ను సాధించాడు. మదుశంక 4 ఓవర్లలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. 2023లో భారత్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వికెట్లు కూడా ఉన్నాయి. దిల్షాన్ మదుశంకను సన్‌రైజర్స్ హైదరాబాద్ నేరుగా వేలంలో కొనుగోలు చేయలేదు. కానీ అతను రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చాడు. విదేశీ ఆటగాడు బ్రైడన్ కార్స్ స్థానంలో రూ. 75 లక్షల మొత్తంతో మదుశంక సన్‌రైజర్స్ లో చేరాడు. అంతకుముందు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన కారణంగా ముంబై ఇండియన్స్ గతంలో కొనుగోలు చేసింది. 2024లో ముంబై మదుశంకను రూ. 4.60 కోట్లకు కొనుగోలు చేసింది. గాయం కారణంగా మదుశంక ఆ ఏడాది ఐపీఎల్ అరంగేట్రం చేయకుండానే తప్పుకున్నాడు. దిల్షాన్ మదుశంక ( 2000 జనవరి 18న శ్రీలంకలోని హంబన్‌తోట నగరంలో జన్మించాడు. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన మదుశంక శ్రీలంక జట్టు తరపున 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మదుశంక 2022లో తన మొదటి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ సైతం ఆడాడు. 2023 జనవరి 10న వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించింది. అతని మొదటి మ్యాచ్ టీమ్ ఇండియాతో జరిగింది. ఇందులో ఒక వికెట్ తీశాడు. అయితే ఇప్పటి వరకు మదుశంక అత్యుత్తమ స్పెల్ భారత్‌పైనే నమోదైంది. లంక పేసర్ దిల్షాన్ మదుశంక 28 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఒకసారి ఐదు వికెట్ల ఘనత సాధించాడు. అతని ఈ స్పెల్ భారత్‌తోనే టీమిండియాపై జరిగింది. 2023 నవంబర్ 2న వాంఖడేలో జరిగిన ఈ మ్యాచ్‌లో లంక పేసర్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ తో పాటు శ్రేయస్ అయ్యర్ వంటి దిగ్గజ బ్యాటర్లను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఈ ఐదుగురు మ్యాచ్ విన్నర్లు కావడంతో మదుశంకతో మంచి గుర్తింపు లభించింది. మదుశంక తన కెరీర్‌లో లంక తరఫున 1 టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 50 వికెట్లు, టీ20ల్లో 20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ కాకుండా మదుశంక పాకిస్థాన్ సూపర్ లీగ్ ), ఇంటర్నేషనల్ లీగ్ టీ20, లంక ప్రీమియర్ లీగ్‌లలో ఆడాడు. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లాడిన మదుశంక 47 వికెట్లు తీశాడు. లిస్ట్ ఏ లోని 50 మ్యాచ్‌ల్లో అతని ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. లీగ్, అంతర్జాతీయ మ్యాచ్‌లు కలిపి అతను మొత్తం 64 టీ20 మ్యాచ్‌లాడగా 62 వికెట్లు తీశాడు. ఏప్రిల్ 21న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతడు మొదట ప్లేయింగ్ 11లో లేడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదట బ్యాటింగ్ కు దిగి నిర్ణీత ఓవరల్లో 242 పరుగుల భారీ స్కోరు చేసింది. బౌలింగ్ సమయంలో ట్రావిస్ హెడ్ స్థానంలో దిల్షాన్ మదుశంకను ఇంపాక్ట్ ప్లేయర్‌గా సన్‌రైజర్స్ బరిలోకి దించింది.

# యువ పేసర్‌కు హగ్ ఇచ్చిన కావ్య మారన్?




సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్, ఆ జట్టు యువ పేసర్ ప్రఫుల్ హింగేకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రఫుల్ హింగేను కావ్య మారన్ హగ్ చేసుకున్నట్లుగా ఉన్న ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసి ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన ప్రఫుల్ హింగే.. 4 వికెట్లతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో తన రెండో మ్యాచ్‌లో వికెట్ తీయకపోయినా.. ఆఖరి ఓవర్‌లో కట్టడిగా బౌలింగ్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో గత మ్యాచ్‌కు ప్రఫుల్ హింగే బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే ఈ యువ పేసర్ ప్రదర్శనకు ఫిదా అయిన కావ్య మారన్.. ఈ కుర్రాడిని హగ్ చేసుకున్నట్లు కొందరు ఆకతాయిలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫేక్ వీడియోను సృష్టించారు. ఈ వీడియోలో ప్రఫుల్ హింగేతో పాటు మరో యువ పేసర్ సాకిబ్ హుస్సేన్‌ను కావ్య మారన్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఉంది. అయితే ఈ వీడియోను చూస్తేనే ఇది ఏఐతో తయారు చేసిందనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. అయితే ఇది తెలియని కొందరు అభిమానులు నిజమేనని భావించి.. వైరల్ చేస్తున్నారు. 'కుర్రాళ్ల ప్రతిభకు ఫిదా అయిన కావ్య మారన్ వారిని హగ్ చేసుకొని ప్రశంసించింది. ఆమె హగ్‌తో కుర్రాళ్లు సంతోషానికి గురయ్యారు.'అనే క్యాప్షన్స్ రాసుకొస్తున్నారు. అయితే ఈ వీడియోలో ఎలాంటి నిజం లేదు.కావ్య మారన్ ఎప్పుడూ మైదానంలోకి రారు. ఆటగాళ్లతో కూడా చాలా తక్కువగా మాట్లాడుతారు. ఐపీఎల్ 2024 ఫైనల్ ఓటమి అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి కావ్య మారన్ తొలిసారి వచ్చారు. ఓటమి బాధలో ఉన్న ఆటగాళ్లను ఓదార్చారు. అంతే తప్పా ఎప్పుడూ ఆమె మైదానంలో అడుగుపెట్టలేదు. గ్యాలరీలోనే సందడి చేసి అక్కడి నుంచే వెళ్లిపోతారు. కావ్యమారన్‌పై డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం ఇదే తొలిసారి కాదు. గతంలో జై షా, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లతో సన్నిహితంగా ఉన్నట్లు ఫేక్ వీడియోలను సృష్టించి వైరల్ చేశారు.



# అభిషేక్ చిరస్మరణీయ ఇన్నింగ్స్

ఐపీఎల్ 2026లో భాగంగా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అభిషేక్ శర్మ అదరగొట్టాడు. ఢిల్లీ బౌలర్లను ఊచకోత కోస్తూ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌ను ఆడాడు. 47 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 68 బంతుల్లో 135 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 10 సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలోనే పలు రికార్డులను అందుకున్నాడు. 50 బంతుల్లోపు రెండు ఐపీఎల్ సెంచరీలను సాధించిన తొలి భారత క్రికెటర్‌గా అభిషేక్ శర్మ రికార్డు సృష్టించాడు. అభిషేక్ 2025 ఐపీఎల్‌లో పంజాబ్‌పై 40 బంతుల్లోనే శతకాన్ని సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ ప్లేయర్‌గా విరాట్ కోహ్లీతో కలిసి సంయుక్తంగా నిలిచాడు. ఈ క్రమంలో అతడు రోహిత్ శర్మను అధిగమించాడు. టీ20ల్లో ఇప్పటి వరకు అభిషేక్ శర్మ 9 సెంచరీలు చేశాడు. ఇందులో ఐపీఎల్‌లో రెండు, టీమిండియా తరుపున రెండు సెంచరీలు ఉండగా.. మిగిలినవి దేశవాళీ టీ20 క్రికెట్‌లో చేశాడు. ఇక టీ20 క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అభిషేక్ శర్మ చోటు సంపాదించుకున్నాడు. ఈ జాబితాలో నాలుగో స్థానంలో అభిషేక్ శర్మ ఉండగా.. 22 సెంచరీలతో ఈ జాబితాలో క్రిస్‌గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఓ టీ20 ఇన్నింగ్స్‌లో 10 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లును అభిషేక్ శర్మ 5 సార్లు నమోదు చేశాడు. ఈ జాబితాలో క్రిస్‌గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. 18 సార్లు అతడు ఈ ఘనతను సాధించాడు. శ్రేయస్ అయ్యర్, ఎవిన్ లూయిస్‌లు చెరో నాలుగు సార్లు ఈ ఘనతను నమోదు చేశారు. అభిషేక్ శర్మ చేసిన స్కోరు ఐపీఎల్‌లో ఐదో వ్యక్తిగత అత్యధిక స్కోరుగా నిలిచింది. 175 పరుగులతో క్రిస్‌గేల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా 158 పరుగులతో బ్రెండన్ మెక్‌కల్లమ్ రెండో స్థానంలో నిలిచాడు.



# సల్మాన్, వంశీ పైడిపల్లి మూవీకి క్లాప్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్‌వి63 ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది సల్మాన్ ఖాన్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌గా ఉండబోతోందని సమాచారం. ఇక మొదటిసారి సల్మాన్ ఖాన్‌ను వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.

# నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.





# పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉ ండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉ ండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.

# సిటాడెల్-2 సీజన్‌లో ప్రియాంక చోప్రా

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, హాలీవుడ్ నటుడు రిచర్డ్ మాడెన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేస్తూ.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. ఈ సిరీస్‌ను మే 6 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ సిరీస్ అందుబాటులోకి రాబోతోంది. ఈ రెండో సీజన్ ట్రైలర్ గమనిస్తే.. ఫస్ట్ పార్ట్ కంటే ఇందులో మరింత యాక్షన్ ఉ ండబోతున్నట్లు తెలుస్తుంది. నాడియా సిన్ (ప్రియాంక), మేసన్ కేన్ (రిచర్డ్) మరియు బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుచి) తమ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూనే, సిటాడెల్ సంస్థను నాశనం చేసిన క్రూరమైన 'మాంటికోర్' నెట్‌వర్క్ నుంచి ప్రపంచాన్ని రక్షించే భారీ మిషన్‌లో తలపడబోతున్నారు. హాలీవుడ్ ప్రముఖులు జాక్ రేనర్, మ్యాట్ బెర్రీ వంటి వారు కొత్తగా ఈ సీజన్‌లో భాగం కాగా, రూసో బ్రదర్స్ నిర్మాణ విలువలు ఈ సిరీస్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ప్రస్తుతం రాజమౌళి ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్‌లో ప్రియాంక చోప్రా బిజీగా ఉ న్నప్పటికీ, ఆమె తన గ్లోబల్ ప్రాజెక్ట్ 'సిటాడెల్'తో అంతర్జాతీయ స్థాయిలో మ-రోసారి తన సత్తా చాటడానికి సిద్ధమైంది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA